ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 28, మార్చి 2024 16 పేజీలు



రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 37

సహర్
ఉ॥ 04 : 57

## ఆయిల్‌ఫెడ్‌కి హైకోర్టులో భారీ ఊరట



మధ్యపేజీలో...





# తుపాకుల మోతతో దద్దరిల్లిన దండకారణ్యం

- ఆరుగురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు
- మృతులపై రూ.16లక్షల రివార్డు
- బస్తర్ ప్రజలకు మెరుగైన జీవనం అందించడమే మా లక్ష్యం
- మావోయిస్టుల అణిచివేతకు నిరంతర కూంబింగ్
- బస్తర్ రేంజ్ డీఐజీ పి.సుందర్‌రాజ్

## బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్‌లో దండకారణ్యం మరోసారి తుపాకీ మోతలతో దద్దరిల్లింది. అక్కడి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మావోయిస్టుల అణచి వేతనే లక్ష్యంగా పనిచేస్తుంది. అందులో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నిత్యం కూంబింగ్ జరుగుతుంది. ఈ క్రమంలో అక్కడక్కడా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని చీపురుబట్టి గ్రామ అటవీ ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు.

2 లో..



## వనమా తనయుడి కబ్జాల నిగ్గు తేల్చాలి

### సర్వే నెంబరు 999లో 70 ఎకరాలు కబ్జా చేశారు

- తండ్రి పదవిని అడ్డుపెట్టుకొని భారీగా కబ్జాలు..
- భారీగా ఆస్తులు కూడబెట్టుకున్న 'వనమా' కుటుంబం
- అధికారుల అండదండలు కూడా పుష్కలం
- ప్రభుత్వ, అసైన్డ్ భూముల కబ్జాపై స్పందించాల్సిందే
- తహశీల్దార్ చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతల డిమాండ్

పాల్వంచ, మార్చి 27 – ప్రభాతవార్త: 'దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి...” అన్న సామెతను ఆ కుటుంబం బాగా ఫాలోఅయిందనే చెప్పాలి.. ఎందుకంటే పదవి ఉన్నంత వరకు అందిన కాడికి దోచుకోవాలని అనుకున్నారు కాబట్టి... ఎందుకంటే పాల్వంచ పట్టణంలో చాలా వరకు ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములను తమ తండ్రి మంత్రిగా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన హయాంలో కొడుకులు ఇద్దరు భారీగానే దోచుకున్నారు. అధికారం తమ చేతిలో ఉండటంతో అధికారుల అండదండలతో మరీ సులువుగా భూములను తమ పేరున రిజిస్టర్ కూడా చేసుకున్నారు.



2వ పేజీలో...

## అమ్మో... మేం బడికిపోం

- -తప్పతాగి మమ్మల్ని కొడుతున్నాడు
- -తల్లిదండ్రులకు మొరపెట్టుకున్న విద్యార్థులు

చర్ల ప్రభాతవార్త: గురువు దైవంతో సమానం అంటారు పెద్దలు. తల్లిదండ్రులు తర్వాత ఆ స్థానం చదువు చెప్పే గురువుకే అంతటి ప్రాధాన్యతనిస్తారు. అటువంటి



2లో...

## వామ్మో.. మళ్లీ విభజనా?

### త్వరలో 17 జిల్లాలకే తెలంగాణ కుదింపు



- కాంగ్రెస్ పెద్దల నుంచి లీకులు
- సోషల్ మీడియాలో తెగ చక్కర్లు
- రద్దు కానున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహబూబాబాద్‌లోకి ఆ మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు
- భద్రాచలంను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ జిల్లాల పునర్విభజన ఉంటుందని సోషల్ మీడియాలో వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఎంపీ ఎన్నికల తరువాత ఇందుకు సంబంధించి ప్రక్రియ మొదలువుతుందని, 17 జిల్లాలకే ఇక తెలంగాణ పరిమితం అవుతుందనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ పెద్దలే ఓ ఆంగ్ల పత్రిక ద్వారా లీకులు చేశారా ..?! లేక ఈ వార్తల్లో మరేదైనా రాజకీయ కోణం దాగి ఉందా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. లోక్‌సభ కేంద్రంగా జిల్లాలు ఏర్పాటైతే భద్రాద్రికొత్తగూడెం జిల్లా రద్దు అవుతుందన్న పిడుగు లాంటి వార్త స్థానిక జిల్లా వాసులను ఉక్కిరిబిక్కిరికి లోను చేస్తోంది. భద్రాచలం, పినపాక, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాలు మహబూ బాబాద్ జిల్లా పరిధిలోకి వెళ్లాల్సి వస్తుందనే సమీకరణాలు వెలుగు చూస్తుండడంతో వామ్మో... ఇవేమి విభజనలు అంటూ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత విభజనలతో రూపురేఖలే మారిన భద్రాచలం మన్యం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలనే నినాదం మరోమారు తెరపైకి వస్తోంది. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

2వ పేజీలో...

## తుపాకీ మోతతో దద్దరిల్లిన దండకారణ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

మృతుల్లో పిఎల్‌జిఎ 10వ నెంబర్ ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ పూనెం నగేష్ ఉన్నాడు. ఇతని తలపై రూ.5 లక్షల రివార్డు ఉంది. వెట్టి సోని(నగేష్ భార్య) ఆమె తలపై రూ.2 లక్షల రివార్డు ఉంది. కొవాసి గంగి ఏరియా కమిటీ సభ్యుడు సిఎన్ఎం అధ్యక్షుడు అతని తలపై రూ.5 లక్షల రివార్డు ఉందని పూనెం అయితు పిఎల్‌జిఎ పదవ ప్లాటూన్ సభ్యుడు ఇతని తలపై రూ.2 లక్షల రివార్డు, ఓయం సుక్కా స్మాల్ యాక్షన్ టీం కమాండర్ ఇతని తలపై రూ.లక్ష రివార్డు, మోకా సుప్పో మిలీషియా సెక్షన్ కమాండర్ రూ.లక్ష రివార్డు ఉంది. మృతులపై మొత్తం రూ.16 లక్షల రివార్డు ఉందని ఛత్తీస్ ఘడ్ పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇంకా 9ఎంఎం పిస్టల్ రెండు, కార్బన్ ఒకటి 12, బోర్ గన్ ఒకటి, లోడెన్ గన్ రెండు, వైర్ లెస్ సెట్లు, మావోయిస్టులు రోజువారి ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని, ఎన్ కౌంటర్ ఘటనకు సంబంధించి బాధ్యతలు నిర్వహిస్తున్న దంతెవాడ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కమ్లోచన్ కస్యప్, ఇంచార్జి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్(సిఆర్‌పిఎఫ్) వికాష్ కటారియా, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్‌లు మీడియా వెల్లడించారు.

**-బస్తర్ ప్రజలకు మెరుగైన జీవనం అందించడమే మా లక్ష్యం**

**-బస్తర్ రేంజ్ డీఐజీ పీ.సుందర్‌రాజ్**

బస్తర్ ప్రాంత ప్రజలకు శాంతి భద్రతలతో పాటు మెరుగైన జీవనం అందించడమే తమ లక్ష్యం అని బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ అన్నారు. బీజాపూర్ ఎన్‌కౌంటర్ తరువాత మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ ప్రజలకు విద్యా, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ ప్రాంతంలో హింసాత్మక సంఘటనలు ఆగే వరకు పోరు నిరంతరం సాగుతుందని ఇక్కడి ప్రజల ప్రాణ ఆస్తులు కాపాడి వారికి మెరుగైన శాంతి భద్రత సమగ్ర అభివృద్ధి పర్యావరణాన్ని కాపాడుతామని ఆయన వెల్లడించారు.

## వామ్మో... మళ్లీ విభజనా ..!?

**(మొదటి పేజీ తరువాయి..)**

**-త్వరలో 17 జిల్లాలకే తెలంగాణ కుదింపు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016 అక్టోబర్‌లో కొత్తజిల్లాలు ఏర్పాటు అయ్యాయి. రాష్ట్రంలో 33 జిల్లాలు ప్రస్తుతం ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకానొక సందర్భంలో నూతన సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల స్వరూపం మారుస్తామని సంకేతాలు పంపించడం జరిగింది. నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల విభజన మండలాల పునర్విభజన తదితర వాటిని పరిశీలించడానికి కమీషన్‌ను కూడా ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు.అయితే ఇది ఆచరణకు నోచుకోలేదు. సీఎం రేవంత్ పాలన వందరోజులు దాటింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా మళ్లీ కొత్త జిల్లాల అంశం తెరపైకి వచ్చింది. ఓ ఆంగ్ల పత్రికలో ఇందుకు సంబంధించిన కథనం వెలువడడం సోషల్ మీడియాలో బుధవారం ఇదే అంశం పదే పదే చక్కర్లు కొట్టడం చోటుచేసుకుంది. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలను జిల్లాలుగా ఏర్పాటు కానున్నాయంటూ సంకేతాలు వెలువడ్డాయి. అయితే ఇది కాంగ్రెస్ పెద్దలు లీకు చేసిన విషయమా ....? లేక ఇందులో మరేదైనా కోణం దాగి ఉందా అన్నది రాజకీయ విశ్లేషకులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం 33 జిల్లాలను 17 జిల్లాలకే కుదిస్తే ఇప్పటికే ఏర్పాటైన మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకమే. దాదాపు అన్ని జిల్లాల్లో నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాలు నిర్మాణానికి నోచుకుని పరిపాలన కూడా సాగుతోంది.

**-రద్దు కానున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

17 జిల్లాలకే తెలంగాణ రాష్ట్రం ఒకవేళ కుదించబడితే భద్రాద్రికొత్తగూడెం జిల్లా రద్దు అయ్యే అవకాశం ఉంది. ఈ జిల్లాలో ప్రస్తుతం కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అత్యధికంగా గిరిజన జనాభా ఉంది. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొంత భూభాగం ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకవేళ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న 17 జిల్లాల తెలంగాణ పార్లమెంట్ స్థానాల వారీగా ఏర్పాటు అయితే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ప్రస్తుతం ఉన్న భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాలు మహబూబాబాద్ పరిధిలోకి వెళ్ళిపోతాయి. ఇప్పటికే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.

**-భద్రాచలంను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్**

ముంపు విభజన భద్రాచలం అందమైన మన్యాన్ని ముక్కలు చేసింది. భద్రాచలం రూరల్, కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాలు ఆంధ్ర పరిధిలోకి వెళ్ళిపోయాయి. ఆ తరువాత నూతన జిల్లాల పేరుతో భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగు జిల్లాలోకి వెళ్ళిపోయాయి. గతంలో భద్రాచలం పేరు మీదుగా ఉన్న పార్లమెంటరీ నియోజకవర్గం పేరు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా మార్చబడింది. భద్రాచలం అభివృద్ధికి రూ.100కోట్లు, రూ.1000కోట్లు అన్న నాటి మాజీ సీఎం కేసీఆర్ హామీలు పత్రిక ప్రకటనలకే పరిమితం అయ్యాయి. ఇలా అనేక సందర్భాల్లో భద్రాచలం ఏజెన్సీతో పాలకులు ఆడుకున్నారు. రూపురేఖలే లేకుండా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమ సమయంలో భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అంటూ పెద్ద ఎత్తున స్థానికులు నినాదాలు చేశారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే ఉంచాలని, ఎలుగెత్తి చాటారు. భద్రాచలం పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని స్థానికులు నెత్తి, నోరు కొట్టుకున్నారు. స్థానికుల ఆకాంక్షను నాటి పాలకులు ఏ మాత్రం పట్టించుకోలేదు. భద్రాచలం మండలానికి చెందిన గత పంచాయతీలు ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నంలను భద్రాచలంలోకి కలపాలనే అక్కడి, ఇక్కడి ప్రజలు నినదించిన ప్రయోజనం లేకుండా పోయింది. సరే ఏదో నడుస్తోంది కదా ... అని ప్రజలు ముందుకు సాగుతున్న నేపథ్యంలో మరొక్కసారి విభజన అనే అంశం వెలుగు చూడడంతో ప్రథమంగా ఉలిక్కిపాటుకు లోనయింది భద్రాచలం ఏజెన్సీ వాసులే. మహబూబాబాద్ ఒక వేళ జిల్లా కేంద్రంగా చేస్తే భద్రాచలం నుంచి మహబూబాబాద్‌కు పోవాలంటే 110 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. ఇది ఎంత కష్టమో తెలిసిందే. దూరభారంతో పాటు ఆర్థిక భారం మరోమారు ఈ ప్రాంత ప్రజలు చూడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. గత పరిణామాలను దృష్టిలో పెట్టుకుని భద్రాచలం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలనే నినాదం మరొక్కసారి తెరపైకి వస్తోంది.

## వనమా తనయుడి కబ్జాల నిగ్గు తేల్చాలి

అయితే వారి భాగోతం మొత్తం ఒక్కొక్కటిగా బయటికి వస్తోంది. ప్రభుత్వ భూమిని సైతం లాక్కొని తమ ఖాతాలో వేసుకున్నారు. అయితే వనమా ఇద్దరు కుమారులు వనమా రాఘవేందర్‌రావు, వనమా రామకృష్ణలు సర్వే నంబర్ 999లో సుమారు 70 ఎకరాల భూమిని కబ్జాచేసుకున్నారని ఆరోపిస్తూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం పాల్వంచ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు.

1.సర్వే నంబర్ 999/17/1లో వనమా రాఘవేందర్‌రావు - 25 ఎకరాలు

2. సర్వే నంబర్ 999/17/2లో వనమా రామకృష్ణ - 25 ఎకరాలు

3. సర్వే నంబర్ 999/3/101లో వనమా రాఘవేందర్‌రావు-5 ఎకరాలు

4. సర్వే నంబర్ 999/3/102లో వనమా రామకృష్ణ 2.20 ఎకరాలు

5. సర్వే నంబర్ 999/3/145లో వనమా రాఘవేందర్‌రావు 2.20 ఎకరాలు

6. సర్వే నంబర్ 999/3/146లో వనమా రామకృష్ణ 2.20 ఎకరాలు

7. సర్వే నంబర్ 999/62/1లో వనమా రాఘవేందర్‌రావు 2.20 ఎకరాలు

8. సర్వే నంబర్ 999/63/1/ఆ లో వనమా రామకృష్ణ 2.20 ఎకరాలు

ఈ భూముల్లో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములు ఉన్నా వారి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తప్పుడు పద్ధతిలో పట్టాలు పొందారని ఆయన ఆరోపించారు.

**- మొదటి అంశం...**

సర్వే నంబర్ 999/17/1లో 1979 సంవత్సరం ముందు నుంచి 2002 సంవత్సరం వరకు ఈ సర్వే నంబర్‌లో 50 ఎకరాల భూమి అమీనాబేగం పేరు మీద పట్టా ఉంది. కానీ 1992-1998 వరకు ఈ సర్వే నంబర్ 999 /17/11గా రెవెన్యూ రికార్డుల్లో ఉంది. ఈ సర్వే నంబర్‌లో 2003 తర్వాత 999/17/1లో వనమా రాఘవేందర్‌రావు పేరు మీద 25 ఎకరాలు, 999/17/2 సర్వే నంబర్‌లో వనమా రామకృష్ణ పేరు మీద 25 ఎకరాలు రెవెన్యూ రికార్డు ఎక్కింది.

ఈ సర్వే నంబర్‌పై పలు అనుమానాలు: మొదట 999 సర్వే నంబర్‌లో బై నంబర్ 17 అనగా 999/17 సర్వే నంబర్ ఎవరి పేరు మీద ఉంది.. వారికి ఎలా ఆ భూమి వచ్చింది.. అసలు 999/17 సర్వే నంబర్‌లో మొత్తం భూమి ఎంత ఉంది, దానిలో నుంచి అనగా 999/17నుంచి 999/17/1 సర్వే నంబర్‌కు అమీనాబేగంకు 50 ఎకరాలు ఎవరు ఇచ్చారు.. ఏ విధంగా ఆ భూమి వచ్చింది.. 999/17/1 నుంచి అమీనాబేగం నుంచి వనమా రాఘవేందర్‌రావు 25 ఎకరాలు, వనమా రామకృష్ణ 25 ఎకరాలు కొనుగోలు చేసి ఉంటే వనమా రాఘవేందర్‌రావు కొనుగోలు చేసిన 25 ఎకరాలకు 999/17/1/1 సరేఁనఉవ నంబర్ రావాలి, కానీ రికార్డుల్లో 999/17/1గా ఉంది.వనమా రామకృష్ణ ఈ 999/17/1 సర్వే నంబర్‌లో కొనుగోలు చేసిన 25 ఎకరాలకు 999/17/1/2 సర్వే నంబర్ రావాలి కానీ 999/17/2 సర్వే నంబర్ వచ్చింది. రికార్డుల ప్రకారం 999/17/2 సర్వే నంబర్‌లో 87-26 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది.

**- రెండవ అంశం...**

1. సర్వే నంబర్ 999/3/101లో వనమా రాఘవేందర్‌రావు - 5 ఎకరాలు (అసైన్డ్ పట్టా)

2. సర్వే నంబర్ 999/3/102లో వనమా రామకృష్ణ 2.20 ఎకరాలు (అసైన్డ్ పట్టా)

3. సర్వే నంబర్ 999/3/145లో వనమా రాఘవేందర్‌రావు 2.20 ఎకరాలు (అసైన్డ్ పట్టా)

4. సర్వే నంబర్ 999/3/146లో వనమా రామకృష్ణ 2.20 ఎకరాలు (అసైన్డ్ పట్టా)లు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నాయి. వీటిపై గల అనుమానాలు... అసలు 999 సర్వే నంబర్‌లో బై నంబర్ 3 అనగా 999/3 ఎవరిది వారికి ఎలా వచ్చింది... 999 అసలు సర్వే నంబర్ అయితే 999/3 సర్వే నంబర్ బై నంబర్ కాని బై సర్వే నంబర్ అయినా 999/3లో మళ్లీ కొన్ని వందల్లో బై నంబర్లు ఎలా వచ్చాయి. ఇవన్నీ అసైన్డ్ పట్టాలు అయితే వనమా రాఘవేందర్‌రావు, రామకృష్ణల పేరుమీద ఎలా పట్టాలు వచ్చాయి.

**- మూడో అంశం...**

1. సర్వే నంబర్ 999/62/1లో వనమా రాఘవేందర్‌రావు 2.20 ఎకరాలు (అసైన్డ్ పట్టా)

2. సర్వే నంబర్ 999/63/1/ఆ లో వనమా రామకృష్ణ 2.20 ఎకరాలు (అసైన్డ్ పట్టా) అనుమానాలు...: 999 సర్వే నంబర్ నుంచి బై నంబర్లు 62,63లు ప్రభుత్వం అసైన్డ్ పట్టాలు ఎవరికీ ఎన్ని ఎకరాలు కేటాయించారు. దానిలో నుంచి మళ్లీ చాలా బై నంబర్లతో తప్పుడు రికార్డులు. అసలు 999 సర్వే నంబర్‌లో మొత్తం భూమి 4169 ఎకరాలు ఉంది. దానిలో 1958 సంవత్సరంలో 863.23 ఎకరాలు అసైన్‌మెంట్ పట్టాలు ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చింది. ఈ 999 సర్వే నంబర్‌లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 1153 ఎకరాల భూమి ఫారెస్టు శాఖ కింద ఉంది. పాల్వంచ మున్సిపాలిటీకి కూడా 999 సర్వే నంబర్లలో సుమారు వంద ఎకరాలు భూమి ఉంది. ఈ సర్వే నంబర్ భూమి మొత్తం కూడా పాల్వంచలోని మొర్రేడువాగు అవతల విస్తరించి ఉండటంతో గతంలో ప్రభుత్వ అధికారులు పెద్దగా ఈ సర్వే నంబర్ భూమి మీద శ్రద్ధ చూపెట్టక పోవడంతో అది అదనుగా భావించి స్థానిక ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన వనమా వెంకటేశ్వరరావు కుమారులైన వమా రాఘవేందర్‌రావు, వనమా రామకృష్ణలు 999 సర్వే నంబర్‌లో సుమారు 70 ఎకరాలు భూమి ఆక్రమించి వారి తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని తప్పుడు పద్ధతిలో ఈ భూమి వారి పేర్ల మీద పట్టాలు చేయించుకున్నారు.

**- పాల్వంచ తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి**

వనమా కుటుంబం చేసిన అవినీతి అక్రమాలు, భూ కబ్జాలపై అధికారులు లోతుగా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. పాల్వంచ తహసీల్దార్‌ను బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ భూమి వారి పేర్ల మీద పట్టాలు చేయించుకున్నారు కనుక దానిపై మరింత క్షుణ్ణంగా విచారణ జరిపించాలి. ప్రభుత్వ భూములు కాపాడాలి, అక్రమ పద్ధతిలో భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా పాల్వంచలో ఇంకా వందల ఎకరాల భూమి కబ్జాకోరుల చేతుల్లో ఉందని, అన్నింటిని బయటికి తీసి ప్రభుత్వ ఆస్తులను రక్షణ కల్పించాలని అన్నారు. అధికారం ఉందనే అహంతోనే మాజీ ఎమ్మెల్యే కుమారులు రెచ్చిపోయారని ఆరోపించారు.

## అమ్మో... మేం బడికిపోం

**(మొదటి పేజీ తరువాయి..)**

గురువు స్థానంలో ఉన్న ఓ ప్రధుద్దుడు తప్పతాగి స్కూల్ వచ్చి పిల్లల్ని చితకబాదుతున్నాడు. రోజు తాగి వస్తూ పాఠాలు బోధించకుండా స్కూల్‌లో పడుకుంటాడని, ఏం మాట్లాడలేక అలాగు ఉండిపోతామని పిల్లలు వాపోయారు. చర్ల మండల పరిధిలోని జిపి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బానోత్ కృష్ణ రోజు విధులకు మద్యం సేవించి పాఠశాలకు హాజరుతున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బుధవారం మద్యం సేవించి పాఠశాలకు హాజరు కావడమే కాకుండా పిల్లలను బాగా కొట్టడంతో ఓ ఇద్దరు పిల్లలు బడి నుండి ఇంటికి చేరుకొని తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు పాఠశాలకు చేరుకొని నిలదీసారు. పిల్లలను ఎందుకు కొడుతున్నారు, పాఠశాలకు మద్యం సేవించి ఎందుకు వస్తున్నారని అడగటంతో ఆయన నుండి సరైన సమాధానం రాకపోవడం, ఆ సమయంలో మద్యం సేవించి ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయున్ని పాఠశాలలో బంధించి తాళం వేసి విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసారు. స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపించి ఏం జరిగిందని తెలుసుకొని తనకు నివేదిక ఇవ్వాలని ఎంఈవో ఝుంకీలాల్ ఆదేశించారు.

పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి జరిగిన విషయంపై విచారించి ఎంఈఓ నివేదించారు. ఇక నుండి ఇటువంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా చూసుకుంటామని తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వెనుదిరిగారు.

సదరు ఉపాధ్యాయుడి ప్రవర్తనపై శాఖ పరంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో అన్నారు.

# మద్యం మత్తులో యువకులు హల్‌చల్

**- గప్‌చుప్‌లు తిని డబ్బులు అడిగితే దాడి**
**- అడ్డుకున్న వారిపై వీరంగం**
**- పోలీసులను సైతం లెక్కచేయని వైనం**



*చం(ద్రుగొండ, మార్చి 27 - (పభాతవార్త:*
మద్యం మత్తులో ఐదుగురు యువకులు స్థానిక ప్రధాన సెంటర్‌లో బుధవారం సాయంత్రం హల్‌చల్ చేశారు. గప్‌చుప్ తిని డబ్బులు అడిగిన వ్యాపారిపై ఆ యువకులు దాడికి దిగారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... జూలూరుపాడు మండలానికి చెందిన ఐదుగురు యువకులు పెనగడప గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో చంద్రుగొండలోని ప్రధాన సెంటర్‌లో ఆగి గప్‌చుప్ తిన్నారు. తిని వెళ్లిపోతుండటంతో వ్యాపారి డబ్బులు ఇవ్వమని అడగటంతో దాడికి దిగారు. అక్కడే ఉన్న ఓ మహిళపై దాడి చేశారు. గమనించిన చుట్టుపక్కల వ్యాపారులు అడ్డుకోబోగా వాళ్లపై వీరంగం చేశారు. అడ్డువచ్చిన వారిపై దాడి చేస్తుండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నా కానీ వారు లెక్కచేయలేదు. రహదారిపై వచ్చిపోయే వాహనాలను ఆపి మరి వీరంగం చేశారు.

# మండలంలో పడకేసిన పారిశుద్ధ్యం

**నామమాత్రంగా స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ**

**దుర్గంధం వెదజల్లుతున్న సైడ్‌డ్రైన్లు**





*ఖమ్మం రూరల్, మార్చి 27, (పభాతవార్త*
ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు పడకేశాయి. జనవరి నెలతో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లకు అధికారులు కట్టబెట్టింది. అధికారులు మాత్రం నామమాత్రంగా వారి విధులు నిర్వహిస్తున్నారు. ఆరెకోడు గ్రామంలో సైడు కాల్వల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుందని స్థానిక కాలనీ నివాసులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ పారిశుధ్యంపై దృష్టి పెట్టకపోవడం విశేషం. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఇలాంటివి పునరావృతం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలకు డంపింగ్ యార్డు చెత్తను తరలించేందుకు ట్రాక్టర్లను ఏర్పాటు చేసినప్పటికీ రోడ్ల వెంట చెత్త కుప్పలను పేరుకు పోతున్నాయి. చికెన్ షాపుల వ్యర్థాలను ఎక్కడ బడితే అక్కడ వీధుల వెంట వేయడంతో వాటివల్ల వచ్చే దుర్గంధం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను, చికెన్ వ్యర్థాలను వేయడంతో జరిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమం కల్పించకపోవడం విశేషం. చెత్తకోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను గ్రామ పంచాయతీలు సరిగ్గా వాడకపోవడం కూడా విశేషం. కొన్ని పంచాయతీలో సరిపడా పారిశుధ్యం సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న గ్రామ పంచాయతీలు కూడా లేకపోలేదు. సిబ్బందికి నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదు. ఈ సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# కుర్నవల్లిలో బొడ్రాయి ప్రతిష్ఠ- హాజరైన ఎమ్మెల్యే

*తల్లాడ, మార్చి 27, (పభాతవార్త*
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బంధువులు, రాజకీయ నాయకులతో గ్రామంలోని రహదారులన్నీ కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రాగమయిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు కోటయ్య, దూళ్ళ జనార్ధన్, గంటల వెంకటాచారి, ఉప్పెర్ల రామారావు, ఐలూరి కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీపురం, వెంకటాపురం, గొల్లగూడెం గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట పగడాల లచ్చిరెడ్డి, ఒబుల సీతారామిరెడ్డి, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, తూము వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## నేరాలు-దారుణాలు

### వైద్య చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*కారేపల్లి, మార్చి 27, (పభాతవార్త :*



ఇంటి గట్టుపై వేప చెట్టు ఆకుల విషయంలో నెలకొన్న వివాదం ఫలితంగా ఖమ్మం ఆరోగ్య ఆస్పత్రి నందు వైద్య చికిత్స పొందుతున్న ధారావతన పొండ్యా బుధవారం మధ్యాహ్న సమయంలో మృతి చెందినట్లు సింగరేణి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ సాయంత్రం సుమారు 5గంటల సమయంలో మంగళీతండా గ్రామం నందు ధరావత్ పొండ్యాకు ధరావత్ పింప్లి, ఆమె కొడుకు ధరావత్ వీరబాబులకు ఇంటి గట్టుపై వేప చెట్టు ఆకుల విషయంలో గొడవ జరిగింది. అట్టి గొడవలో ధరావత్ వీరబాబు ధరావత్ పొండ్యను చంపుటకు మందు బాటిల్‌తో తన నోట్లో పోయడానికి ప్రయత్నం చేయగా అట్టి మందు పొండ్యా నోరు, కంటిలో పురుగు మందు పడింది. దాని ప్రభావంతో పొండ్యా కంటి చూపు మందగించడంతో ఈ నెల 14వ తేదీన వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మం ఆరోగ్య ఆస్పత్రి నందు చర్పించి తన కొడుకు ధరావత్ రాంబాబు పోలీస్ ఫిర్యాదు చేయగా ఎస్సై రాజారాం కేసు నమోదు చేసారు. దీనికి సంబంధించి కేసులో ఎ2 వీరబాబును అటెంప్ట్ మర్డర్ కేసులో ఈ నెల 24న వీరబాబును పోలీసులు రిమాండ్ చేశారు. ఈ క్రమంలో ధరావత్ పొండ్యా చికిత్స పొందుతూ ఈనెల 27న ఖమ్మం ఆరోగ్య ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మధ్యాహ్నం సుమారు 12గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. యేసును కేసును మర్డర్ కేసుగా మార్చి పోస్టుమార్టం చేయించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం, (పభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న సీతానగరం గ్రామంలోని మహారాజ్ కాలనీలో నివాసం ఉంటున్న కొప్పుల నీలం సావిత్రి నిరుపేద వృద్ధ దంపతుల పూరిల్లు బుధవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి మంటలు పైకంటు కోవడంతో ఇల్లు దగ్ధం అయ్యింది. ఇంట్లో ఉన్న వంట సామాగ్రి బట్టలు కాలి బూడిద అయ్యాయి. నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధ దంపతులు ఈ అగ్నిప్రమాదం వల్ల నిరాశ్రయులై రోడ్డున పడ్డారు.

**-దాతలు పేద దంపతులను ఆదుకోండి**



అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కొప్పుల నీలం సావిత్రి నిరుపేద వృద్ధ దంపతులను పర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. పేద కుటుంబాల్లో ఇటు వంటి అగ్నిప్రమాదాలు సంభవిస్తే సర్వం కోల్పోయి రోడ్డు మీద పడాల్సిన పరిస్థితి ఉంటుందని పేద వృద్ధ దంపతులను దాతలు ఆదుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I Shaik Noorjahan W/O Shaik Mohin Janimiya, R/o 5-1-89, Suggalavarithota,Khammam.Shall henceforth to be known as Shaik Noorjahan Begum in all government records affidavit no:37AA 061268 dt:21 Mar 2024 before Notary by Shaik Hameed.

(Ro.No. 56071)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# ఫూలే,అంబేద్కర్ జయంతుల కరపత్రాలు ఆవిష్కరణ

## -ఆవిష్కరించిన పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలంలోని మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో మహాత్మఫూలే, అంబేద్కర్‌ల జయంతులకు సంబంధించిన కరపత్రాలను దళిత మహానాడు, దళిత ప్రజా సంఘాల రాష్ట్ర బాధ్యుడు దామల సత్యనారాయణ, జిల్లా బాధ్యుడు అల్లాడి పాల్‌రాజ్, బుయ్యన వీరబాబులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ఈ దేశంలో మహాత్మ జ్యోతిభాపూలే, బాబా సాహెబ్ అంబేద్కర్‌ల జయంతులను నిర్వహించడం చాలా ఆనందదాయకమని, వారి కృషి వల్లే ఈ రోజు మనం సమాజంలో గౌరవించబడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఫూలే, అంబేద్కర్‌ల ఆశయాలను నెరవేర్చే దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘ బాధ్యులు మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా ఫూలే, అంబేద్కర్‌ల జయంతులను నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో ఏప్రిల్ 14న అన్నదాన కార్యక్రమంలు నిర్వహించడం జరుగతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవరాజు, టౌన్ ఎస్సీ సెల్ నాయకులు రెడ్డి,కాపుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రికి వచ్చే భక్తుల సౌకర్యార్ధం జంబో కూలర్‌లు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



వేసవి కాలంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్ధం విచ్చేసే భక్తుల సౌకర్యార్ధం వేసవి తాపాన్ని తట్టుకునేందుకు గాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో బుధవారం రెండు జంబో కూలర్‌లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. భద్రాద్రి రామయ్య సేవకు ఎస్బీఐ శాఖ ముందుంటుందని ఈ సందర్భంగా ఎస్బీఐ అధికారులు పేర్కొన్నారు.

## నియోజకవర్గ,పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుల నియామకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నూతన అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎం.డీ.ఆరీఫ్, పట్టణ అధ్యక్షుడిగా ఎస్కే అలీంలను నియమించడం జరిగింది. ఇందుకు సంబంధించిన నియామకపత్రాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, భద్రాద్రికొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో బుధవారం పొదెం వీరయ్య చేతులమీదుగా అందజేశారు. మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ మొహమ్మద్‌ఖాన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించిన సెయింట్‌ఫాల్స్ విద్యార్ధి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఎం.ఐ ఛాంపి యన్ ఇండియ వారు ఆలిం డియా స్థాయిలో మార్చి మొదటి వారంలో నిర్వహించినటువంటి మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్ పరీక్షలలో స్థానిక సెయింట్ ఫాల్స్ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఫలితాలు సాధించారు. మూడు తరగతి నుంచి 10వ తరగతి వరకు 154 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 40 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యున్నతమైన ర్యాంకులు సాధించారు. ఈ 40 మంది విద్యార్థులలో ఆరో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి మాస్టర్ సాయి సాత్విక్, ఎస్ ఆలిండియా స్థాయిలో మొదటి ర్యాంకును సాధించి సెయింట్ ఫాల్స్ యొక్క కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ డా.కే.అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ డా.కే.రాధామంజరి, విద్యార్థిని అభినందిస్తూ తమ విజయాన్ని మిగతా విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుకు అభినందనలు తెలియజేస్తూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు శుభాభివందనాలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి జేడి ఫౌండేషన్ ఉపాధి భరోసా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం లోని నిరుపేద కుటుంబమైన చిన్నం మహేష్, శైలజ దంప తులకు జేడీ ఫౌండేషన్ ఉపాధి భరోసా కింద నూతన చిరు వ్యాపారానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్‌కుమార్ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఫౌండేషన్‌లో సభ్యుడైనందుకు గర్వ పడుతున్నానని అన్నారు. ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్‌కుమార్, కో.ఆర్డినేటర్ హన్సి,పవన్‌కుమార్, వినీలదేవి, కొంజర్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీలో 14వ వేతన ఎన్నికలు నిర్వహించాలి

సారపాక, ప్రభాతవార్త :

ఐటీసీ లిమిటెడ్ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్ సారపాక నందు గత గుర్తింపు సంఘం రికగ్నైజ్డ్ పిరియడ్ గత సంవత్సరం జూలై నెలలోనే ముగియడంతో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని బీఆర్‌టీయూ, సీఐటీయూ, ఐఈయూ యూనియన్‌ల ఆధ్వర్యంలో బుధవారం లేబర్ కమీషనర్ హైద్రాబాద్, జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ సునీతకు, డీసీఎల్ ఖమ్మం రమేష్‌లకు ఛాలెంజ్ లెటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ .. 13వ యూనియన్ ఒప్పందమునకు ఎన్నికలు 3 మే 2021 జరగగా పరిశ్రమ నందు ఎన్నికల్లో గెలిచిన యూనియన్ 5 జూలై 2021 తేదీన రికగ్నైజేషన్ తీసుకొనగా 5 జూలై 2023తో రెండు సంవత్సరాల గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియడంతో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 13వ వేతన ఒప్పందంలో గత వేతన ఒప్పందాలలో లేని విధంగా టీఎన్‌టీయూసీ యూనియన్ 1టైం అగ్రిమెంట్ పేరుతో ఒప్పందాన్ని పూర్తి చేస్తూ ప్రాస్పెక్టివ్ వేతన ఒప్పందాలకు నాంది పలికారని, ఫలితంగా వేతన ఒప్పందాలు ఇన్‌టైం పిరియడ్‌లో జరగకపోతే తరువాత రావాల్సిన ఏరియల్స్‌లను యాజమాన్య కార్మికులకు చెల్లించదనే విషయం కార్మికులు గుర్తించాలని అన్నారు. బీఆర్‌టీయూ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, పలు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంపై రైతులకు శిక్షణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఉపాధి హామీ పథకంపై శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారం ఏర్పాటు చేశారు. పీఆర్‌ఆర్‌డీ కమీషనర్, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సంయుక్త ఆదేశాలతో శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో జములారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమంలో బూర్గంపహాడ్, భద్రాచలం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ మెట్లు అందరికి ఉపాధి హామీ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బూర్గంపహాడ్ రైతు వేదిక నందు జరిగాయి. ఈ సమావేశంలో లేబర్ మొబిలైజేషన్, యావరేజ్ వేజ్, కూలీలకు గరిష్ట వేతనం 272వచ్చే విధంగా మార్కెట్ ఇవ్వడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌శర్మ, ఏపీవో విజయలక్ష్మి, టీఏలు వెంకటలక్ష్మి, స్వాతి, వెంకట్, ములకలపల్లి ఏపీవో హుస్సేన్, టీఏలు, భద్రాచలం ఏపీవో అపర్ణ, టీఏలు అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ మెట్లు పాల్గొన్నారు.

## పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా నాగినేనిప్రోలు,రెడ్డిపాలెం గ్రామంలో ఐటీసీ వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు గదర్ రామకోటిరెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఆయుష్‌రెడ్డిని, ప్రసాద్‌రెడ్డిలను ఆశీర్వదించారు. అనంతరం ఉప్పుసాక గ్రామంలో ఎడమ రామారావు మనుమరాజు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మారం వెంకట్‌రెడ్డి, భజన ప్రసాద్, క్రాంతిరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పొదెం వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త :



పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా భద్రాచలంలోని కౌసర్ మసీద్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలందరికి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో నిష్టగా ఉపవాసం ఉంటున్న వారందరికి అల్లా దీవెనలు మెండుగా ఉంటాయని ఆకాంక్షించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మైముద్‌ఖాన్, అహ్మద్ ఆరిఫ్, షేక్ హాలీంలు ఉన్నారు.

# అన్నదాత ఆవేదన బాధాకరం

**రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు**

**రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**ఎండిన పంటలు పరిశీలించిన జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు**



*బోనకల్, మార్చి 27, ప్రభాతవార్త*

మండలంలోని ఆళ్లపాడులో ఎండిపోయిన పంటలను జడ్పి చైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి లింగాల కమల్‌రాజు బుధవారం పరిశీలించారు. పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండిన పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోనకల్ మండలంలో గత సంవత్సరం కేసిఆర్ స్వయంగా పరిశీలించి పంట నష్టపరిహారం అందజేశారని గుర్తు చేశారు. కనీసం డిప్యూటీ సిఎం అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల కష్టాలను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. అధికారం యంత్రాంగం కన్నెత్తి కూడా చూడడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, జంగరవి, పార ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, యార్లగడ్డ నర్సింహారావు, కొండలరావు, మోదుగుల నాగేశ్వరరావు, తదితరులు రైతులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి నివారణకు సత్వరం చర్యలు తీసుకోండి

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశం**

*తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు సత్వరం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం గొల్లగూడెం, తెలగారం, అంజనాపురం, పాత మిట్టపల్లి, మల్సూరు తండా గ్రామాల్లోని పంచాయితీ కార్యదర్శులతో



గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉందా అని ప్రశ్నించి, అక్కడకు హాజరైన గ్రామస్థులను తాగునీటి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ఈ చంద్రమౌళి, ఈఈ పుష్పలత, డిఈ శ్రీనివాసరావు, తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ చంద్రమౌళిలతో సమీక్ష జరిపి తాగునీటి ఎద్దడి సరఫరాకు అవసరమైతే తాగునీటి బోర్లు వేయాలని, బావుల నుండి నీటి సరఫరా చేయడం కోసం అవసరమైన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బోరు బావులు, తాగునీటి వనరులపై స్థానిక అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, తాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు.

**పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచండి... ఉపాధ్యాయులకు కలెక్టర్ ఆదేశం..**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఉపాధ్యాయులను కోరారు. బుధవారం గొల్లగూడెం, పాత మిట్టపల్లి గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అనంతరం అక్కడి హెచ్ఎంతో పాఠశాలలో ఎంత మంది విద్యార్థులను ఉన్నారని ప్రశ్నించగా 64 మంది ఉన్నారని చెప్పడంతో అలా అయితే ఎలా అని ప్రశ్నిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండి విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే ఎలా అని ప్రశ్నిస్తూ రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను పెంచి మెరుగైన ఫలితాలు రావడం కోసం కృషిచేయాలని కోరారు. ప్రభుత్వం పిల్లలకు ఉచితంగా దుస్తులు, మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందిస్తుండగా ఈ విషయం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చొరవ చూపాలని కోరారు.

**పోలింగ్ స్టేషన్ల పట్ల నిర్లక్ష్యం వహించకండి.....**

ఒక పాఠశాల ఆవరణలో పోలింగ్ స్టేషన్లు నాలుగు, ఐదు ఉంటే ఒక గదికి మధ్యలో మరొకటి పోలింగ్ స్టేషన్లు ఉండే విధంగా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ కోరారు. మిట్టపల్లిలో ఒకదాని వెంటే ఒకటి పోలింగ్ స్టేషన్ల నెంబర్లు ఉండగా కలెక్టర్ తహశీల్దార్ వి. రవికుమార్, ఎస్సై బి. కొండలరావుతో పోలింగ్ స్టేషన్ల విషయంలో ఒకదాని తరువాత ఒకటి ఏర్పాటు చేస్తే ఎన్నికల సమయంలో ఘర్షణ జరిగే అవకాశం ఉందని



ముందుగానే ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు మధ్యలో ఖాళీ ఉంచి రెండో పోలింగ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసేలా చొరవ చూపడంతో పాటు పాఠశాల ఆవరణలో ఖాళీ స్థలాలుంటే మార్కింగ్ చేసి ప్రహారినిర్మించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, కార్యదర్శులు యాకయ్య, సురేష్, నరేందర్, సుజాత, గిర్దావర్లు యం.భాస్కర్, శ్రీనివాసాచారి, మిషన్ భగీరథ ఎఈ పాల్గొన్నారు.

## దోపిడిలేని సమాజాన్ని కోరిన వేగుచుక్క భగత్ సింగ్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

స్వాతంత్రమంటే పాలకులు మారడం కాదు, సమాజంలో అసమానతలు పోయి ప్రతి మనిషీ స్వేచ్ఛగా బతకడం అని చెప్పిన భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థి, యువతరం మీద ఉందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పోచంపల్లి పట్టణంలోని రమాదేవి ఫంక్షన్ హాల్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు పట్టణ కార్యదర్శి పగడాల శివ అధ్యక్షత వహించగా, ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. ఇరవై మూడేళ్ల వయసులో దేశ స్వాతంత్రం మహాయోధులు భగత్ సింగ్ అని, వారి చైతన్య స్ఫూర్తితో దేశంలోని సమస్యలపై పోరాడాలని, దేశంలో కార్పొరేట్ల కోసం ప్రభుత్వ ఆస్తులన్నిటినీ ప్రైవేటు పరం చేస్తున్న మోడీ, దేశ సమస్యల నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడం కోసం దేవుడు మతం అంటూ ప్రజల మధ్యచ విద్వేషాలను రెచ్చగొడుతూ హిందూ, ముస్లింల గొడవలకు కారణమవుతున్నాడు, ఏ ఎన్నికల ప్రచారానికి వచ్చినా దేవుడి పేరుతో రెచ్చగొట్టే ప్రసంగాలు తప్ప, ప్రజల అభివృద్ధికి దోహదపడే ఏ పథకాల గురించి, సంస్కరణల గురించి మాట్లాడడం లేదు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి



*మధిరరూరల్, మార్చి 27, ప్రభాతవార్త:*

లోకసభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా కోడ్ అమలుల్లో భాగంగా అంతర్రాష్ట సరహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు. మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలోని అంతర్రాష్ట చెక్‌పోస్టును బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టు వద్ద తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి కనీస సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.


## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



*మధిరరూరల్, మార్చి 27, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో పోలింగ్ బూతును బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతులో ఫ్యాన్లు, లైటింగ్, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని మండల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శాస్త్రీ పాల్గొన్నారు.

## ఐఎస్‌వో సర్టిఫికేషన్ రెన్యూవల్ సాధించిన మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల



*మధిరరూరల్, మార్చి 27, ప్రభాతవార్త:*

మధిరలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐఎస్‌వో సర్టిఫికేషన్ రెన్యూవల్ సాధించింది. జిల్లాలోని ఐఎస్‌వో రెన్యూవల్ సర్టిఫికేషన్ సాధించిన రెండో కళాశాలగా నమోదైంది. ఈసర్టిఫికేషన్ కళాశాలలో ఉన్న మౌళిక సదుపాయాలు, విద్యా సంబంధమైన అన్ని విషయాలను ఆడిట్ చేసిన తర్వాత అందజేస్తారు. ఈ సర్టిఫికేషన్ కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి హెచ్‌వైఎం సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసినట్లు ప్రిన్సిపాల్ ఏఎన్ఎన్ శాస్త్రీ తెలిపారు. కళాశాలకు ఐఎస్‌వో రెన్యూవల్ సర్టిఫికేషన్ గుర్తింపు రావడం పట్ల ప్రిన్సిపాల్ శాస్త్రీ, వైస్‌ప్రిన్సిపాల్ కె.రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఇందిర, జి.అరుణ, డాక్టర్ పి.సుజాత, డాక్టర్ కె.వీరన్న, షేక్.అఫ్రోజ్, ఎం.శ్రీనివాసరావులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలకు అందించిన సేవల ఫలితమే ఎమ్మెల్యే పదవి - ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే కూనంనేని



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:** ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అందించిన సేవల ఫలితంగా తనని ఎమ్మెల్యేగా ఎన్నుకొని చట్టసభకు పంపారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మండల పరిధిలోని చాతకొండ హమాలీకాలనీలో గ్రామ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో కూనంనేని మాట్లాడారు. నిత్యం ప్రజలకు



అందుబాటులో ఉండే నాయకుడికి ప్రరజాదరణ లభిస్తుందని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశారని అన్నారు. అహంకారంతో విర్రవీగే నాయకున్ని, ప్రజా ప్రతినిధిని అజనం ఆదరించారని అనఆర్నరు. పేద ప్రజలు, కార్మికులు, కర్షలకోసమే పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అధికారం ఉన్నా లేకున్నా యావత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షనమే వహిస్తుందని అన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాసమస్యలకు పరిష్కారం కోసం అనునిత్యం శ్రమిస్తానని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విషయంలో అధికార పార్టీపైన పోరాడేందుకు వెనుకాడబోమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కే. సారయ్య, వాసిరెడ్డి మురళి, ఎలుక రామారావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బంధం నాగయ్య, బాతులా సురేష్, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రవీందర్‌లు పాల్గొన్నారు.

## కనీస వేతనాలను సవరించాలి: సీఐటీయూ



**కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లు, షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, అందరికీ 28 వేల రూపాయలు అందేలా ప్రభుత్వం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పనిచేసే పలు ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కనీస వేతనాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన కనీస వేతనాల చిత్తుప్రతిని సవరించాలని



సీఐటీయూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల ప్రభుత్వ ఉత్తర్వులు వెనక్కు తీసుకొని కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. ఇప్పటికే ప్రభుత్వం కనీస వేతనాలు 12 వేల రూపాయలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, వేణు, రబ్బు, బాషా, శ్రావణ్, నవీన్‌లు పాల్గొన్నారు.

## శ్రీబాలాజీ లైట్‌హౌస్‌ను ప్రారంభించిన తూము



**కొత్తగూడెం అర్బన్, మార్చి 27 - ప్రభాతవార్త:** జిల్లాకేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఎంజీరోడ్‌లో శ్రీబాలాజీ లైట్‌హౌస్ నూతన వ్యాపార సముదాయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి ప్రారంభించారు. ప్రొప్రైటర్ ఆంగోత్ రవి, ఆంగోత్ నవీన్‌లకు శుభాకాంక్షలు తెలిపి సమాజంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,



మైనార్టీలకు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా దినదినాభివృద్ధి చెంది విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, ఎండీ గౌస్‌పాషా, సూరిబాబు, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యాతండాలో కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ట



**చంద్రుగొండ, మార్చి 27 - ప్రభాతవార్త:** మండలంలోని బాల్యతండా గ్రామంలోని కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. రాముడు, సీత, ఆంజనేయుడు, లక్ష్మణుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను పురస్కరించుకొని రెండు రోజుల నుంచి పూజలు



ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి, ధ్వజస్తంభం నపతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 29వ తేదీన పూజలు నిర్వహిసానతరని, కమిటీ సభ్యులు తెలిపారు. దేవతా మూర్తులకు పురోహితులు హోమాలు, అర్చనలు చేశారు.

## వేసవిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**భువనగిరి ప్రభాతవార్త:** తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ గ్రామాలలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఎర్పడకుండా క్షేత్రస్థాయిలో నీటి లభ్యత, సరఫరాలపై పర్యవేక్షిస్తుండాలని, పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, పనిచేయని చేతి పంపులు, బోరు పంపులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బాధితురాలికి నిత్యావసర సరుకులు అందజేత



**జూలూరుపాడు, మార్చి 27 - ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుల్లుడుతండాకు చెందిన బాధితురాలికి ఎస్సై జీవన్‌రాజ్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. తండాకు చెందిన లావుడ్యా శాంతి ఇటీవల జరిగిన ప్రమాదంలో వెన్నుపూస దెబ్బతిని మంచానికే పరిమితమైంది. ఆ కుటుంబానికి జేపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకుడు ఇడుపుల రాజు, అరిగెల నరసింహారావు, నవీన్ రాథోడ్, రావుట్ల నరేష్‌చారీ, అనీల్ పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో భూమిపూజ



**జూలూరుపాడు, మార్చి 27 - ప్రభాతవార్త:** మండల పరిధిలోని భోజ్యాతండా పంచాయతీ పుల్లురుతండా గ్రామంలో బుధవారం శ్రీఅభయాంజనేయస్వామి నూతన దేవాలయానికి భూమిపూజ చేశారు. ఆలయానికి స్థలదాత బానోత్ రాములు నాయక్ కుమారుడు నవీన్‌రాథోడ్ ఆధ్వరర్యంలో శంకుసానత్థ్రపన



మహోత్సవానిన నిర్వహించారు. పూజలో పాల్గొన్న భక్తులు గ్రామస్తులు జైశ్రీరాం అంటూ నినాదాలు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, బానోత్ వెంకట్రావ్ నాయక్, ఎంపీపీ లావుడ్యా సోనీ, నున్నా కృష్ణయ్య, అరికెల నరసింహారావు, యాసా నరేష్, రాయలపాటి సత్యనారాయణ, వాంకుడోత్ కిషన్ నాయక్, మహేష్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విఫ్ కార్యాలయంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఆత్మకూరు మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆత్మకూరు మండలం బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, బీసీ సెఎల్ అధ్యక్షుడు రంగ పరశురాములు గౌడ్, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి నరసింహ గౌడ్, కోరే అశోక్, కొండపల్లి సాంబ, గట్టు శేఖర్ తదితరులు పార్టీలోకి చేరారు.

## జూలూరుపాడులో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు




జూలూరుపాడు, మార్చి 27 - ప్రభాతవార్త: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున మండల కేంద్రమైన జూలూరుపాడులోని



ఒంటిగుడిసె క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఇరువైపులా నుంచి వచ్చే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై జీవన్‌రాజు మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వ్యక్తులు ఎవరైనా రూ.50 వేలు మించి నగదును తీసుకొని వెళ్లకూడదని అన్నారు. రూ.50 వేలుకు మించి నగదు తీసుకెళ్లాలంటే వాటికి తగిన ఆధారాలను చూపించాలన్నారు. నిషేదిత గంజాయి మత్తు పదార్థాలను తరలించకూడదని తనిఖీల్లో పట్టుబడితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కోర్టులలో ఈ-సేవా కేంద్రాలు

- ప్రారంభించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్





కొత్తగూడెం లీగల్, మార్చి 27 - ప్రభాతవార్త: జిల్లా కోర్టులలోని ప్రాంగణంలో ఈసేవా కేంద్రాలను భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీవై చంద్రచూడ్ బుధవారం వరుసనచవల్‌గా ప్రారంభించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలోక్ ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.14 లక్షల నగదు స్వాధీనం

కొత్తగూడెం క్రైం, మార్చి 27 - ప్రభాతవార్త:



కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెనగడప గ్రామం సరిహద్దుల్లోని చెక్‌పోస్టు ఎస్ఎస్‌టీ తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా రూ.50 వేలకంటే ఎక్కువ నగదు తరలిస్తే వాటికి సంబంధిత ఆధారాలు చూపించాలని, లేనియెడల ఆ డబ్బును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రూ.2,14,500 నగదుకు ఎలాంటి ఆధారాలు లేని కారణంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## సంక్షేమ గురుకులాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ అర్బన్, మార్చి 27 - ప్రభాతవార్త: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ వారిచే 6,7,8,9 తరగతులకు గాను, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో బ్యాక్‌లాగ్ ఖాళీల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కో ఆర్డినేటర్ ప్రత్యూష ఒక ప్రకటనలో తెలిపారు. అలుగునూర్ (కో ఎడ్యుకేషన్), గౌలిదొడ్డిలో బాలికలు 9వ తరగతిలో మాత్రమే ప్రవేశం అని, ఖమ్మం (బాలురు), పరిగి (బాలికలు)లో 8వ తరగతిలో మాత్రమే రెగ్యులర్ ప్రవేశాలకు అర్హత ఉందని అన్నారు. తెలంగాణ అంతటా సూచించిన కేంద్రాల్లో వచ్చేనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, అర్హత ప్రమాణాలు, ఖాళీల వివరాలను ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ తేదీని ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించడం జ రిగిందని, దరఖాస్తు రుసుము రూ.100తో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## పాల్వంచలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ క్రైం, మార్చి 27 - ప్రభాతవార్త: పాల్వంచలో బుధవారం జరిగిన పలు శుభ, దశదిన కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు సోదరుడు నాగేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ నివాసి లావుడ్యా విజయ్‌కుమార్తె, కుమారుల పుష్పాలంకరణ, పంచెకట్టు వేడుకలో కొత్వాల పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. భద్రాచలంలో పరిటాల విష్ణుమూర్తి మనుమరాలు ఓణీల అలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. పాల్వంచ రైస్ మిల్లులు యజమానులు నరిగె రామకృష్ణ దశదిన కర్మల్లో పాల్గొన్నారు. వెంగళరావు కాలనీలో సంధు ప్రభాకర్ సోదరుడి దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొన్నారు. పినపాక వద్ద అంజనాపురంలో తేజావత్ సూర్యం దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్




జూలూరుపాడు, మార్చి 27 - ప్రభాతవార్త: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (సీతారామ కాలువ) కాశయ్య, తహసీల్దార్ స్వాతిబిందుతో కలిసి రైతులతోసమావేశం నిర్వహించారు. సీతారామ కాలువ నిర్మాణం కోసం అవసరమైన భూముల సర్వే కోసం రైతులు సహకరించడం లేదనే ఉద్దేశంతో రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య రైతులతో మాట్లాడారు. రైతులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తమ భూముల్లో బోర్ల ద్వారా సాగు చేసుకుంటున్నామని, విలువైన భూములకు ప్రభుత్వం కాంపన్సేషన్ ఎక్కువ అందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ఇరిగేషన్ చంద్రశేఖర్, ఈఈ అర్జున్, ఆర్ఐ తిరుపతిరావులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో మోటార్ వితరణ



పాల్వంచ అర్బన్, మార్చి 27 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని వికలాంగుల కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సుమారు 280 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం వేసవి ఎండల దృష్ట్యా మంచినీటి అవసరాలు తీరనవడం కోసం రూ.16 వేలు విలువ చేసే 1హెచ్‌పీ మోటార్‌ను వితరణగా అందించారు. క్లబ్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ మోటార్ స్విచ్ఆన్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద స్థితిలో ఉన్న ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రుల పిల్లలు చదువుకుంటున్నారని, ఈ పిల్లల జీవితాలు మంచి మార్గంలో ఉన్నతస్థితికి చేరాలని వారికి చదువులకు అవసరమైన సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ పాల్వంచ గోల్డ్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, కాట నవీన్, పోట్రు సతీష్, చేపూరి బ్రహ్మచారి, పూర్వ విద్యార్థి రాజు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ఎంపికలకు ముగిసిన ఫైనల్ పోటీలు



పాల్వంచ అర్బన్, మార్చి 27 - ప్రభాతవార్త: రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనం, ప్రాజెక్టు అధికారి భద్రాచలం ప్రతీక్‌జైన్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఆదేశాల మేరకు 2024-25



విద్యా సంవత్సరానికి గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మోడల్ క్రీడా పాఠశాలలు బాలురు కిన్నెరసాని, బాలికలు కాచినపల్లిలో 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు రెండోరోజు బుధవారం ఎంపికలు విజయవంతంగా జరిగాయి. రెండవ రోజు 31 మంది బాలురు, 15 మంది బాలికలు మొత్తం 46 మంది హాజరయ్యారు. పిల్లలకు పర్యవేక్షకులు, క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, వెంకటనారాయణ,



నాగేశ్వరరావు, బాలుర ఇంచార్జిగా బుగ్గ వెంకటేశ్వర్లు, బాలికల ఇంచార్జిగా అన్నం వెంకటేశ్వర్లు, బ్యాటరీ టెస్టు ఇంచార్జిలు కే.వెంకటేశ్వర్లు, పి.రాంబాబు, రామారావు, వెంకటేశ్వర్లు, మోతీలాల్, కృష్ణ, గోపాలరావు, శిరోమణి, జి.రవి, పార్వతి, సావిత్రి, మయూరి, ముతనతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫెడ్‌కి హైకోర్టులో భారీ ఊరట



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

**రూ.32 కోట్ల కుంభకోణపు రిట్ కొట్టివేత**
**దీన్ని ప్రశ్నించే అర్హత రైతు సంఘానికి లేదన్న న్యాయమూర్తి**
**అక్రమమంటూ నిలదీసిన వారి చేతులు అపరిశుభ్రమని వ్యాఖ్య**
**సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్**
**ఇప్పటికే రిజిస్టరయిన క్యావెట్ పిటిషన్**
**న్యాయపోరాటాన్ని ఆపేదిలేదన్న సంఘం**

తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌కి రాష్ట్ర హైకోర్టు సింగిల్ బెంచ్ మీద ఊరట లభించింది. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామ్ గ్రోయర్స్ సొసైటీ అధ్యక్షులు తుంబూరు. మహేశ్వరరెడ్డి దాఖలు చేసిన రిట్‌పిటిషన్ వీగిపోయింది. జనవరి- 2020 నుంచి అక్టోబర్-2021 మాసాల మధ్యన ఫెడరేషన్ వారు అవినీతికి పాల్పడి ఏకంగా రూ.32కోట్ల దుర్వినియోగానికి పాల్పడ్డారనే అభియోగంమీద., సమాఖ్య ప్రతిష్ఠాత్మక న్యాయపోరు సల్పి, చివరికి విజయం సాధించింది. స్థూలంగా దీని పూర్వాపరాన్ని సింహావలోకనం చేసుకుందాం.

**రైతు సంఘ ఆరోపణలిలా ఉన్నాయి:**

మహేశ్వరరెడ్డి సమర్పించిన అఫిడవిట్‌లోని అంశాలివి. ఆంధ్రాలోని ఏలూరుకు చెందిన నందిగం.రజిత అను మహిళకు, తెలంగాణా ఆయిల్‌ఫెడ్ "ఎఫ్‌టి-001.ఎఫ్-4104" ల మీద రెండు ఫ్రూట్ కోడ్‌లు జారీ చేసింది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో 2ఎకరాల 30 సెంట్ల సాగు భూమి ఆమెకు ఉన్నట్లు చూపించి ఏకంగా 22 మాసాల వ్యవధిలో ఆకోడ్ మీద 32వేల పామాయిల్ గెలలు ఫ్యాక్టరీలకు తరలించి, రూ.32కోట్ల పేమెంట్లు చెల్లించారని, నిజానికి ఇదంతా అవినీతికి పరాకాష్ఠ అని, మధ్యలో ఆడిటింగ్ జరిగినా, దాచిపెట్టారని, అందువల్ల దీనిపై సిఐడి విచారణ జరిపించాలని రిట్ నెంబర్:1060/2024 ద్వారా న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.


**ఆయిల్‌ఫెడ్ వారి వాదన ఇలా సాగింది**

మహేశ్వరరెడ్డి తన అఫిడవిట్‌లో పేర్కొన్న ఆరోపణలన్నీ అవాస్తవమని, ఇదంతా ఆంతరంగీక ఉద్దేశ్యం(అల్టేరియర్ మోటివ్) తో మచ్చలేని ఆయిల్‌ఫెడ్‌ని వీధినపెట్టాలని చూశారని ఫెడరేషన్ తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నది. ఇది హానికర దురుద్దేశ్యం(మిలీషియస్ ఇంటెన్షన్) మంటూ తిప్పికొట్టారు. అశ్వారావుపేట-దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీలకు పొరుగున ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ భూభాగంలోని కొన్ని ప్రైవేటు పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్లవారు, తెలంగాణా పామాయిల్‌ని అక్రమంగా తరలించుకుపోతున్న క్రమంలో, దీన్ని అడ్డుకునేందుకు గాను తాము నందిగం.రజిత అనువారికి ట్రేడింగ్ విధానంలో ఫ్రూట్‌కోడ్ జారీ చేశామని అందులో వివరించారు. తద్వారా పెద్దఎత్తున అనేక ప్రాంతాలనుంచి ఎఫ్‌ఎఫ్‌బి ని రజిత ద్వారా కొనుగోలు చేసిన మాట నిజమని అంగీకరించారు. ఫెడరేషన్ గా ఇక్కడి ఫ్యాక్టరీల భవిష్యత్తుని తద్వారా రైతుల ప్రయోజనాలను కాపాడవలసిన గురుతర బాధ్యత తమపై ఉన్నదని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగం ఫలప్రదమై 2020-2021 ఆయిలియర్‌లో 2లక్షల40వేల ఎరైవల్ టార్గెట్‌కి గాను 2లక్షల29వేల383 మెట్రిక్ టన్నుల ముడిపామాయిల్‌ని తమ పరిధిలోని పామాయిల్ ఫ్యాక్టరీలకు సమకూర్చుకుని మనుగడ కొనసాగించామని వివరించారు. అలానే 2021-2022 లో 2లక్షల70వేల376 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి 2లక్షల64 వేల521 మెట్రిక్ టన్నులు తెచ్చుకుని రైతుని నిలబెట్టినట్లు చెప్పారు. నందిగం రజితకి ట్రేడర్‌గా ఫ్రూట్‌కోడ్ ఇచ్చి, ఎక్కడ వీలుంటే అక్కడినుంచి పామాయిల్‌ని తెచ్చిఉండకపోతే, పొరుగు రాష్ట్రంలోని ప్రైవేటు కంపెనీల గుత్తాధిపత్యాన్ని అడ్డుకోకుండా ఉండిఉంటే ఇదంతా సాధ్యమయ్యేదా అని ఫెడరేషన్ తన కౌంటర్ అఫిడవిట్‌లో కోర్టుకి విన్నవించింది. అయినాగానీ., దీన్ని అక్రమంగా చూపిస్తూ30.12.2021న అధికారులకు.,ఈ సంఘం తరఫున ఫిర్యాదు ఇచ్చారని, కానీ వీరి సొసైటీ రిజిస్టర్ అయిన తేదీ 29.03.2022 గా ఉన్న దని, అందువల్ల ఇదంతా ప్రైవేటు వారికి పరోక్ష సహకా రమని, సమాఖ్యని తుద ముట్టించే దురుద్దేశ్యమని, అయినా మహేశ్వరరెడ్డికి గానీ, లేదా ఈ సొసైటీకి గానీ ఫెడరేషన్ బాధ్యతలను చేతు ల్లోకి తీసుకుని లోకల్‌స్టాండీ ఉండదని గట్టిగా వాదించారు.

**పిటిషనర్ చేతులు అపరిశుభ్రం : తీర్పులో న్యాయమూర్తి**

రైతాంగమంతా కళ్ళల్లో వత్తులు పెట్టు కుని ఎదురుచూస్తున్న ఈ తీర్పులో న్యాయమూర్తి., ఫెడరేషన్ వాదన తోనే ఏకీభవించారు. నూనెగింజల సమాఖ్య వారి పరిధిలోగల ఫ్యాక్టరీజోన్ సంక్షేమనిమిత్తం ఎఫ్‌ఎఫ్ బిని సమకూ ర్చుకోవడం తప్పులేదని అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా ఈ సొసైటీ అధికారికంగా 23.09.2022 న రిజిస్టర్ అయితే.,దీనికి చాలా ముందుగానే 30.12.2021 తేదీన రూ.32కోట్ల అక్రమమంటూ సంబంధిత అధికారులకు ఎలా పిర్యాదు చేశారని నిలదీస్తూ.,ఇదే అంశం మహేశ్వరరెడ్డి చేతులు అపరిశుభ్రంగా (అన్‌క్లీన్‌హ్యాండ్స్) ఉన్నాయనడానికి నిదర్శనమని, పైగా దమ్మపేట రైతు సంఘమంటూ పేర్కొని రిప్రజెంటేషన్ మీద కేవలం ఒక వ్యక్తి మాత్రమే సంతకం చేశారని, ఇవన్నీ పరిశీలించిన మీదట ఇందులో దురుద్దేశ్యాలు న్నట్లు అభిప్రాయపడుతూ వీళ్ళకి ప్రశ్నించే అర్హతలేదంటూ ఈసాంకేతిక అంశాలను క్రోడీ కరించి కేసుని రిట్‌ని అడ్డంగా కొట్టేశారు. ఐతే ఈ రిట్‌లోని మొత్తం వాదోపవాదాలను లోతుగా పరిశీలించినప్పుడు ఒక ముఖ్య విషయం కనిపిస్తుంది. ఈ ఎపిసోడ్‌లో ఎక్కడా కూడా అక్రమం జరిగిందని కానీ, లేదా జరగలేదని గానీ ఎస్టాబ్లిష్ కాదు. కేవలం అశ్వారావుపేట జోన్ పామ్ గ్రోయర్ సొసైటీకి దీన్ని ప్రశ్నించే జ్యు రిడిక్షన్ లేదనేది మాత్రమే. దీనిపై పిటిషనర్ మహేశ్వరరెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాము దీనిపై న్యాయపోరాటం సాగిస్తామని, తక్షణం డివిజన్ బెంచ్‌కి అప్పీల్ చేస్తున్నామని చెప్పారు. కాగా ఆర్డర్ పొందిన ఫెడరేషన్ వారు ఇప్పటికే క్యావెట్ పిటిషన్ వేయడం కొసమెరుపు.

# భద్రత, భరోసాలేని ఆర్థిక లావాదేవీలు!



**పినపాక, ప్రభాతవార్త**

పొద్దు పొడిచిన నుంచి ఆరుగాలం కుటుంబం అంతా కష్టపడి చెమటోడ్చి సంపాదించిన రూపాయి రూపాయికి భద్రత, భరోసా లేకుండా పోతుంది. సామాన్యుల కష్టాన్ని అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చిట్టి వ్యాపారులు, అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్న దళారులు అడ్డంగా దోచుకుంటున్నారు.

మండల వ్యాప్తంగా లక్షల రూపాయలను వారాల రూపంలో, రోజువారి, నెలల రూపంలో అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి సామాన్య పేదల కష్టపడి సంపాదించిన సొమ్మును కొంతమంది దళారులు దోచుకుంటున్నారు. మరికొంతమంది దళారులైతే ఎటువంటి భద్రతా భరోసా ఇవ్వకుండానే, అనుమతులు లేని చిట్టీలు నిర్వహిస్తూ వ్యాపారం కలిసొస్తే తిరిగి ఇవ్వడం, నష్టపోతే పూర్తిగా బోర్డు తిప్పేయడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. సామాన్య, మధ్య తరగతి, పేద కుటుంబాల ప్రజలెవరైనా వారి అవసరాల కోసం, వైద్యఖర్చు కోసం, కుటుంబ పోషణ కోసం అప్పు ఇచ్చేవారి కోసం ఎదురు చూడడం సాధారణం. కాని ఈ బలహీనతను పెట్టుబడిగా మార్చుకున్న కొంతమంది దళారులు రోజు, వారం, నెలకు ఒక్కసారి 10 నుంచి 20, 30 రూపాయల వడ్డీని లెక్కకట్టి అసలు వడ్డి ఇవ్వకపోతే వారి తీసుకున్న వారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తామని బెదిరిస్తూ సామాన్యుల రక్తాన్ని పీలుస్తున్నారు. ప్రతినెలా మండల వ్యాప్తంగా కొన్ని లక్షల రూపాయలపైనే ఇలాంటి లావాదేవీలు జరుగుతున్నాయంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు.

**అనుమతి లేని చిట్టీలు, అధిక వడ్డీలకు రుణాలు**
**సామాన్యుల నడ్డి విరుస్తున్న ఆర్థిక లావాదేవీలు**
**యువత వ్యసనాలకు సైతం పరోక్షంగా చేయూతనిస్తున్న దళారులు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం ఆర్థిక స్వాలంబన కోసం పలు శాఖల ఆధ్వర్యంలో పథకాల రూపంలో వడ్డిలేని, అతి తక్కువ వడ్డీలకు బ్యాంకు రుణాలు ఇనస్తున్నప్పటికి వెనకబడి అక్షరాశ్యత లేని పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు సరైన అవగాహన లేక వారి అవసరాల కోసం అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని తిరిగి తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం బ్యాంకు నుంచి వచ్చే రుణాలపై సరైన అవగాహన కల్పించకపోవడమో, తమ ఇంటి ముందుకే ఎక్కువ వడ్డీలకు రుణం ఇస్తున్నారనే విషయం అవగాహన లేకపోవడమో కాని రుణాలు ఇచ్చే వ్యక్తి ఎంత చెబితే అంతకు అప్పులను ప్రజలు తీసుకుంటూ తీర్చే అప్పుడు నానా ఇబ్బందులు పడుతూ అప్పు ఇచ్చిన వారు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక సతమతం అవుతూ జీవనం సాగిస్తున్నారు.

మండల వ్యాప్తంగా అధికారుల కన్ను కప్పి నిర్వహిస్తున్న కోడి పందాలు, జూదాలు, పేకాట రాయుళ్లకు ఆసరాగా ఉంటూ వారి వ్యసనాలకు కావాల్సిన ఆర్థిక మద్దతు ఇస్తూ పరోక్షంగా వారి కుటుంబ ఆర్థిక పతనానికి ఇలాంటి దళారులు దోహదం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి వద్ద ఉన్న వస్తువులను, వాహనాలను పెట్టిన గడువు లోగా అసలు, వడ్డీ మొత్తం ఇవ్వకుంటే దౌర్జన్యంగా గుంజుకుంటున్నారు. అదేవిధంగా కొంతమంది చిరు వ్యాపారులు, వారి వ్యాపార అభివృద్ధి కోసం ఫైనాన్స్ నడిపే దళారులను ఆశ్రయించినపుడు వారికి కొంత నగదును రుణంగా ఇస్తూ ప్రతిరోజు కొంత సొమ్ము జమ చేసే క్రమంలో అసలుతో పాటు వడ్డిని కలిపి అప్పు తీసుకున్న వారి కష్టపడి సంపాదించుకున్న లాభాలలో అధిక వాటాను అక్రమంగా దండుకుంటున్నారు. అవసరానికి డబ్బు ఇస్తే చాలు అధిక వడ్డీ అయినా ఫర్వాలేదు అనే ఉద్దేశంతో కొంతమంది యువత సైతం తమవద్ద ఉన్న వస్తువులను, వాహనాలను తనఖాల రూపంలో పెట్టి వారివద్ద నుంచి తీసుకున్న సొమ్ముతో చెడు వ్యసనాలకు ఖర్చు పెట్టి అటు ఆర్థికంగా ఇటు ఆరోగ్యపరంగా పూర్తిగా నష్టపోవడమే కాకుండా తల్లిదండ్రులకు సైతం తీరని మనోవేదనకు గురి చేస్తున్నారు. ఈ విషయమై మండల, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ఇటువంటి ఆర్థిక దళారీ వ్యవస్థను అనుమతి లేని చిట్టీల నిర్వాహకులపై చర్యలు తీసుకుని దళారుల బారిన పడిన సామాన్య కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**పోస్టల్‌శాఖ సామూహిక**

# ప్రమాద బీమాకు శ్రీకారం

**రఘునాథపాలెం, ప్రభాతవార్త:-**

గ్రామీణ ప్రాంతాల్లో దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టల్‌శాఖ సామూహిక ప్రమాదభీమాకు శ్రీకారం చుడుతూ మార్గదర్శకాలు విడుదల చేసింది. నిత్యం ఇంటి నుంచి బయలు దేరి తిరిగి ఇంటికి చేరుకుంటామనే నమ్మకం లేని జీవితాలు రోజుకోచోట ఎక్కడో ఒక ప్రాంతంలో ప్రమాదాలు భారీన పడుతున్నారు. కొంత మంది మృత్యువాత పడుతూ మరికొందరు అవయవయాలు కోల్పోతూ అవసాన దశలో బ్రతకలేక చావలేక అంగవైకల్యంతో కొట్టుమిట్టాడుతుంటారు. సహజంగా కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు ప్రమాదాలు సంభవించే ఏదైనా కాలో,చెయ్యో కొల్పోతే ఆ కుటుంబం భారం పోషణ కడుదయనీయంగా ఉంటుంది. ప్రతిష్టాత్మకంగా కేంద్రం ప్రవేశపెట్టిన ప్రమాదభీమా పాలసీల వల్ల తక్కువ మొత్తంలో కేవలం రూ.399చెల్లించిన యెడల కుటుంబంలోని వ్యక్తి మరణిస్తే రూ.10లక్షల వరకు ప్రమాదభీమా పొందవచ్చును. ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఒక వేళ పక్షవాతం వచ్చిన అలాంటి వారికి కూడా రూ.10లక్షలు బీమా క్రింద చెల్లింపు ఉంటుంది. గ్రామాల్లో ఉపతపాలశాఖ, మండలాల్లో సబ్ తపాలశాఖల్లో పనిచేస్తున్న ఈడిడిఎల్, ఈడిఎంసిలు బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు ఉత్తరాలు పట్వాడ చేసే సిబ్బంది సైతం ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఇలాంటి భీమా పాలసీల వల్ల వారికి కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఎక్కువశాతం ఇటీవల కాలంలో తరుచూ జరుగుతున్న ప్రమాదాల మూలంగా ఎంతో మంది తమ జీవితాలను కోల్పోతున్నారు. తెలిసి తెలియని వయస్సులో సైతం యువతి యువకులు చేతిలో వాహనం ఉందని చక్కర్లు కొడుతూ ప్రమాదాల సైతం కొనితెచ్చుకుంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 75ఏళ్ల అనంతరం ఇలాంటి విప్లవాత్మక ప్రమాద భీమా పాలసీలు తొలిసారి గ్రామీణ ప్రజల చెంతకు సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టి కల్పిస్తున్న తరుణంలో వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రమాదంతోపాటు ఒక వేళ ప్రభుత్వఆసుపత్రిలో చేరినటువంటి ఇన్‌పేషెంటు కూడా డిపార్ట్‌మెంట్ ద్వారా రూ.60వేలు, అవుట్ పెషెంట్ సైతం రూ.30వేలు పరిహారం అందుతుంది. గ్రామాల్లో ఈ పథకాలపై వినూత్న రీతిలో చైతన్యం కల్పిస్తున్న తరుణంలో ఇప్పటికే పోస్టల్ శాఖ ద్వారా పెద్ద ఎత్తున పాలసీల్లో నమోదు చేయించుకోవడానికి నియమ నిబంధనలు ప్రకారం ఓటరు ఐడి, ఆధార్‌కార్డు, ఆహార భద్రత కార్డులు సైతం పరిగణలోకి తీసుకొని పథకాన్ని అమలు పరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రమాదభీమా నమోదు చేయించుకోవడానికి పోస్టల్‌శాఖ కార్యాలయ పనివేళల్లో ప్రజలు సందర్శించి పథకం క్రింద రూపొందించిన వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**18 నుండి 65ఏళ్ల వయస్సున్న వారు అర్హులు**
**వార్షిక ప్రీమియం రూ.399 చెల్లింపు**
**శాశ్వత వైకల్యం అవయవంకోల్పోయిన వర్తింపు**
**ప్రమాదంలో మృతిచెందితే రూ.10లక్షలు**



# అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు

**- ఆ నిర్మాణాలకు విద్యుత్ చౌర్యం**
**- చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు**

**చుంచుపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:**

మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీలో ఉన్న సారయ్య కాలనీని ఆనుకొని ఉన్న 137/1, 137/3 నుంచి 137/9 వరకు భూ వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రాంతంలో తహసీల్దార్, పంచాయతీ సిబ్బందితో అక్రమ కట్టడాలు నిర్మించవద్దని బోర్డులు కూడా పెట్టించారు. కానీ వాటిని లెక్క చేయకుండా అక్రమార్కులు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా యధేచ్ఛగా, రాజకీయ అండదండలతో, మేమున్నాం అంతా మేం చూసుకుంటాం అంటూ భూ కబ్జా దార్లు అండదండలతో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. అక్రమ విద్యుత్ చౌర్యం చేస్తున్నా కానీ అధికారులు కన్నెత్తైనా చూడకపోవడంపై స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపట్టమే కాకుండా అక్రమంగా విద్యుత్ లైన్లకు కరెంట్ తీగెలు తగిలించి 24 గంటలు విద్యుత్ వాడుకోవడం చూస్తుంటే ఇక్కడున్న స్థానిక విద్యుత్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నిర్మాణ దారుల నుంచి ముడుపులు ముట్టి ఉండొచ్చని ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణ దారులు వారు చేసే నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్మాణాలు పూర్తవుతున్నాయి. ఇలాంటి దృశ్యాలు ఆ ప్రాంతంలో అనేకం. ఆ ప్రాంతంలో ఎవరైనా ప్రశ్నిస్తే నిర్మాణాలు చేపడుతున్న యజమానులతో పాటు చోటామోటా భూ మాఫియా దారులు అక్కడికి చేరుకొని వారిపై దౌర్జన్యాలకు దిగుతూ మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అన్న ధీమాతో అరాచకాలు చేస్తున్నారన్న వాదనలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రభాతవార్త చరవాణి ద్వారా సంబంధిత విద్యుత్ అధికారిని వివరణ కోరగా... చుంచుపల్లి మండలంలో విద్యానగర్ పంచాయతీ పరిధిలో ఉన్న సారయ్య కాలనీ వెనకాల అనుమతులు లేని నిర్మాణాలతో పాటు, కరెంట్ స్తంభాల నుంచి అక్రమంగా తీగెలు లాగి విద్యుత్ చౌర్యం జరుగుతుందని వివరణ కోరగా... గతంలో ఒకటి రెండు చోట్ల అక్రమంగా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసున్నామని, ఇకముందు అలాంటివి జరిగినా మా దృష్టికి వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.





# దర్జాగా కబ్జా..

**- అడ్డుఅదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు**
**- చోద్యం చూస్తున్న అధికారులు**

**చుంచుపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం అన్ని గ్రామాల్లో స్థలాల సేకరించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు కోసం ఉపాధి హామీ నిధులతో అన్ని వయస్సుల వారు వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల క్రీడా సామాగ్రితో పాటు ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్‌లు పిల్లలు ఆడుకునే వస్తువులు ఖోఖో కబడ్డీ, వాలీబాల్ , లాంగ్‌జంప్, వ్యాయామం కోసం సింగిల్, డబుల్ బార్లు ఏరాపటు చేసిన విషయం విధితమే. కానీ దీనికి భిన్నంగా చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణం కోసం మూడు వైపులా సీసీ రోడ్డు నాలుగవ వైపు బాలయ్య ఎస్‌కే మహబూబీ ఇండ్లు హద్దులుగా నిర్ణయించే 30 గండుటలు స్థలాన్ని రెవెన్యూ అధికారులు పంచాయతీ సెక్రటరీగా అప్పజెప్పడమైంది. కానీ ఆ క్రీడా ప్రాంగణంలో కొందరు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల నుంచి వాదనలు వినిపిస్తున్నాయి. క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన స్థలంలో కొందరు వారికి ఉన్న రాజకీయ అండ ఆర్థిక బలంతో మేము ఏమీ చేసినా చెల్లుబాటు అవుతుందన్న ధీమాతో అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ స్థలంలోని ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన అధికారులు పట్టించకపోవడంతో ఏ స్థాయిలో అధికారులు మౌనం వెనుక అంతరార్థం ఏమిటోనని స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు పలుమార్లు నోటీసులు ఇచ్చి చేతులు దులపుకుంటున్నారని వారిపైన ఎటువంటి చర్యలు చేపడతలేరని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇకనైనా అక్రమంగా క్రీడా ప్రాంగణంలో పెన్సింగ్ వేసి స్థలాలను ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చివేసి పూర్తిస్థాయిలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులకు ఉపయోగిస్తూ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు గ్రామీణ క్రీడాకారులు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.




# ఉపాధిలో వసతులు కరువు

**ఎండకు ఎండుతున్న కూలీలు**
**వారం రోజులుగా మండుతున్న ఎండలు**
**ఇంటి నుంచే బాటిళ్లలో నీళ్లు**

**కరకగూడెం,ప్రభాతవార్త:**

ఎండలు విపరీతంగా కాస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు ప్రతి గ్రామంలో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. దీంతో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు ఎండ వేడిమికి తట్టుకోలేక పోతున్నారు. ఎండలోనే పనులు చేస్తూ..ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో పల్లెల్లో కూలీ పనులు అంతగా ఉండవు. దీంతో కూలీ పనులు లేక ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేసవిలోనూ ఉపాధిపనులు చేయిస్తోంది. అయితే వారికి పనిచేసే చోట టార్పిలిన్ పట్టాలు వేసి నీడ కల్పించాల్సి ఉండగా అవేమీ లేకుండానే పనులు చేయిస్తున్నారు. దీంతో ఉపాధి కూలీలు నీడలేక ఇబ్బంది పడుతున్నారు..సాధారణంగా ఉపాధి పనులు చెరువులు, కుంటలు, వాగుల్లో పల్లెకు దూరంగా సాగుతూ ఉంటాయి. అక్కడ దాదాపు ఎటువంటి నీడ ఉండదు. అందుకే పనులు జరిగే చోట నీడ కోసం టార్పాలిన్ పట్టాలను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అయితే ప్రస్తుతం కరకగూడెం మండల వ్యాప్తంగా ఉపాధి పనులు జరుగుతున్నాయి, కూలీలకు నీడకోసం ఎలాంటి ఏర్పాట్లు లేవు. పనులు చేస్తున్న చోట్లలో ఏవైనా చెట్లు ఉంటే..

అక్కడ కూలీలు నీడకు చేరి సేదతీరుతున్నారు. ఎటువంటి చెట్లు లేని చోట ఎండకు ఎండుతున్నారు. పనులు జరుగుతున్న చోట కనీసం నీటి సౌకర్యం కూడా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.



**మండలం అంతటా.. ఇదే పరిస్థితి..**

కరకగూడెం మండలంలోని రాయనపేట, కౌలూరు, చొప్పాల, గొల్లగూడెం, అనంతారం, మోతె, తాటిగూడెం, పద్మాపురం, రేగళ్ల తదితర ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులు జరుగుతున్నాయి. చెరువులు, కుంటలు, పొలం గట్లు వంటి చోట పనులు చేస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పనులు సాగుతున్నాయి. అయితే ఎండ విపరీతంగా ఉండడంతో..ఆ లోపే కూలీలు ఎండకు ఇబ్బంది పడుతున్నారు. పనులను పర్యవేక్షిస్తున్న ఉపాది సిబ్బంది కూలీలకు నీడ ఏర్పాటు చేసే విషయంపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా కూలీలకు ప్రతిరోజూ నీళ్ళకు ఐదు రూపాయలు. గడ్డపారకు పదిహేను రూపాయలు ఇచ్చేది. అయితే ప్రస్తుతం ఇవి ఇవ్వడం లేదు. పని అంచనాలో మాత్రం వీటితో కలిపి పంపుతున్నారు. ఈ చార్జీలకు సబంధించి సిస్టంలో ఆప్షన్‌ను తీసేశారు. దీంతో కూలీలకు అందడం లేదు. కరకగూడెం మండలంలో 16 పంచాయితీలలో సుమారు.2500 మంది ఉపాధి కార్మికులు పనిచేస్తున్నారు. మండల వ్యాప్తంగా చేపల చెరువులు, చెక్ డ్యాంలు. పశువులకు నీటి కుంటలు, పూడిక తీత పనులు, గుట్టలు, కొండల్లో కందకాలు తవ్వకం పనులు జరుగుతున్నాయి. కూలీలకు నీటి సౌకర్యం కూడా లేక పోవడంతో ఇంటి వద్ద నుంచే తాగు నీరు కూలీలు తెచ్చుకుంటున్నారు. పని చేసేచోట ఎటువంటి నీడ లేకపోవడంతో ఎండలోనే పనులు చేస్తున్నారు. ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, ఓఆర్‌ఎస్‌ప్యాకెట్లు కూడా ఇవ్వలేదు. బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయని ఉపాధికూలీలు అంటున్నారు.

**కూలీలకు అన్ని వసతులు కల్పించాలి : కొమరం కాంతారావు సీపీఎం కరకగూడెం మండల కార్యదర్శి**



ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రతీ గ్రామంలో పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించాలి. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేని యొడల కూలీలతో పెద్దఎత్తున ఆందోళన చేస్తాం.




**మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం**

## కానిస్టేబుళ్లకు అభినందనలు

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 27 :




ఇటీవల మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామం వద్ద హోలీ పండుగ సందర్భంగా గోదావరిలో స్నానానికి దిగి మునిగిపోతున్న ముగ్గురు యువకులను రక్షించిన ఇద్దరు కానిస్టేబుళ్లను బుధవారం మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మణుగూరు టీఎస్పీ కానిస్టేబుల్ వినయ్, సత్యనారాయణ(ససయ్)లకు క్యాష్ రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

### -సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 27 :



మణుగూరు పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం పెట్రోల్ బంక్‌లు, కార్ షోరూం, బట్ట షాపుల్లో పని చేసే కార్మికులకు సమస్యలపై సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం సీఐటీయూసీ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు హేమంతరావు, ప్రసాద్, వినోద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్లు నూతన వస్త్రాలు పంపిణీ

అశ్వాపురం,మార్చి27,(ప్రభాతవార్త).



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు స్థాపించి 29సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 29సేవా కార్యక్రమాలు నిర్వహించే ందుకు బుధవారం 320ఈ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గవర్నర్ లయన్ సీహెచ్ శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు.అందులో భాగంగా మణుగూరు లయన్స్ క్లబ్ సభ్యులు నలగట్ల సత్యప్రకాష్ స్పాన్సర్‌షిప్‌తో అశ్వాపురంలో మూడు కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరయ్యారు.కాలువ బజార్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో 12మంది వృద్దులకు దుప్పట్లు,10మంది మహిళా వృద్దులకు చీరెలు,గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ హరిబాబు,రీజనల్ ప్రెసిడెంట్ గబ్బెల రాజన్న,జోనల్ ప్రెసిడెంట్ వెంకటకృష్ణ,లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ పూర్ణచంద్రరావు సభ్యులు మీరాహుస్సేన్ తారాప్రసాద్ ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు గాజుల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

పినపాక, మార్చి 27, (ప్రభాతవార్త



నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం మండలంలో పర్యటించి పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని కొత్తూరు (జిన్నెలగూడెం) గ్రామంలో మూతి పగిడయ్య, ముత్తమ్మ దంపతుల కుమారుడు వినోద్ కుమార్, మౌనిక వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, కొమరం రాములు, తోలెం అర్జున్, తోలెం కృష్ణ, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

### -సీఐ రాజువర్మ

చర్ల, (ప్రభాతవార్త :



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని, క్రీడలతో పాటు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకో వాలని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడప వద్దని, ఏదైనా జరగరానిది జరిగితే నిండి జీవితం బలవుతుందని అన్నారు. మండలంలోని దానవాయిపేటలో గత నెల రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను తిలకించి విజేతలకు ట్రోఫీలను అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో అంజుబాక, దేవరపల్లి జట్లు తలపడగా అంజుబాక టీం విన్నర్స్‌గా గెలుపొందగా రన్నర్స్‌గా దేవరపల్లి టీం నిలిచింది. ఎస్పి సూరి టోర్నీ నిర్వాహకులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## దుమ్ము ధూళితో అనారోగ్యం

### -పట్టించుకోని పీకేఓసీ పీవో

### -ఐఎన్‌టీయూసీ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 27 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో క్రషర్ వల్ల అత్యధిక దుమ్ము ధూళి వెలువడి కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దుమ్ము ధూళి అధికంగా వ్యాపించడం కారణంగా కార్మికులు అనారోగ్యం పాలవుతున్నామని బెంబేలెత్తుతున్నటికీ ప్రాజెక్టు ఆఫీసర్ పట్టించుకోవడం లేదన్నారు. బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల ఆరోగ్యంపై లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి దుమ్ము ధూళి నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గట్టయ్యయాదవ్, శాబుద్దీన్, రాములు, మస్తాన్, జయ్‌రాజ్, శ్రీనివాస్, సంతోష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్‌లో ఉపాధి కూలీల వేతనాలు జమ

అశ్వాపురం,మార్చి27,(ప్రభాతవార్త).



ఉపాధి కూలీలకు ఏప్రిల్ మొదటివారంలో వారి ఖాతాలలో వేతనాలు జమ అవుతాయని ఎంపీపీ ముత్తినేని సుజాత తెలిపారు. మండలంలో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలు తమకు వేతనాలు బ్యాంక్‌లో జమ కావడంలేదని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్ళగా,ఆమె కూలీల వేతనాల విషయాన్ని ఉపాధి హామీ ఏపీఓతో సంప్రదించగా ఫిబ్రవరి15వరకు కూలీల వేతనాలు బ్యాంకులో జమ అయ్యాయని,ప్రస్తుతం ఆగిన వేతనాలు ఏప్రిల్ మొదటి వారంలో జమ అవుతాయని చెప్పడంతో ఎంపీపీ హైవిధంగా స్పందించారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లపై జరిగే సమావేశానికి అధికారులు హాజరుకండి

### -ఆర్డీవో దామోదర్‌రావు

భద్రాచలం, (ప్రభాతవార్త :



వచ్చే నెలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం వేడుకలకు సంబందించిన ఏర్పాట్లపై ఈ నెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకంను వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారిని అన్ని రకాల వసతి సౌకార్యలు కల్పించడానికి ప్రత్యేక అదికారులను నియమించడం జరిగినందున వారి యొక్క పనుల పురోగతికి సంబంధించిన సమగ్ర సమాచారంతో సంబంధిత అధికారులు ఈ యొక్క సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన డింగి సందీప్‌రెడ్డి అనే యువజన కాంగ్రెస్ నాయకుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలు అయ్యాడు. బాధితుడిని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బుధవారం లక్ష్మీనగరం గ్రామంలోని బాధితుని స్వగృహం వద్దకు వెళ్ళి పరామర్శించాడు. త్వరగా కోలుకోవాలని అధైర్యపడవద్దని బాధితుడికి ఆయన ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, మాజీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, అడబాల వెంకటేశ్వరరావు, పిలకా వెంకటరమణారెడ్డి, కనుబుద్ది దేవా, తోటమళ్ళ సుధాకర్, సోడి చంటి తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు సేవలు భేష్

### -ఆపదలో ఉన్న వారిని అండగా నిలవడం అభినందనీయం

### -డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు

చర్ల, (ప్రభాతవార్త :



ఆపదలో ఉన్న వారిని ఆదు కోవడం అభినందనీయమని డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు అన్నారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరు ఏసు భార్య పద్మ హైబీపీ వలన పెరాల్సెస్ వచ్చి అనారోగ్యం పాలైంది. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక స్థోమతతో ఇబ్బందులు గురవుతున్న తరుణంలో విషయాన్ని తెలుసుకున్న జాతీయ మాలమహానాడు చర్ల మండల నాయకులు సంఘం తరపున ఆర్థిక సహాయం అందించాలని అనుకుని రూ.16వేలు నగదును సమకూర్చారు బుధవారం మాలమహానాడు కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు చేతులమీదుగా కొంగూరు ఏసుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మాల మహానాడు సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఇటువంటి కార్యక్రమాన్ని మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీమున్నాం కమిటీ అధ్యక్షుడు నీలిప్రకాస్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటమళ్ళ రమణమూర్తి, రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, గౌరవ అధ్యక్షుడు మోతుకూరి ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడెళ్ళ గణపతి, మండల అధ్యక్షుడు రుంజా రాజు, దొడ్డ ప్రభుదాస్, ఇల్లంగి ఆశీర్వాదం, ఇప్పా ప్రభుదాస్, తోటమళ్ళ వరప్రసాద్, దొడ్డి సూరిబాబు, కొంగూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ భవనం పాఠశాల ఆవరణలో నిర్మించడాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్

- విద్యాశాఖ, పంచాయితీ శాఖ అధికారులపై చర్యలకు కలెక్టర్ ఆదేశం



*తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ భవనం పాఠశాల ఆవరణలో నిర్మించడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణిస్తూ సంబంధిత విద్యాశాఖ, పంచాయితీరాజ్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశించారు. మండల పరిధిలోని మల్సూరు తండాలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించడం కోసం మల్సూరు తండా ప్రాథమిక పాఠశాలకు వెళ్ళి విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం అన్నపూర్ణ, కలెక్టర్‌కు భోజనం వడ్డించగా మధ్యాహ్న భోజనం మెనూ



ప్రకారం చేస్తున్నారా అని కలెక్టర్ హెచ్ఎం విద్యార్థులను ప్రశ్నించారు. అనంతరం పాఠశాల సమీపంలోనే గ్రామపంచాయితీ కార్యాలయం నిర్మించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ పాఠశాల ఆవరణలో పంచాయితీ భవనం నిర్మించే సమయంలో ఎంఈఓ, మీరు ఏమి చేశారని భవన నిర్మాణం ఆపాలని సంబంధిత అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత ఎంపిఓ, పంచాయితీ కార్యదర్శి కూడా నిర్లక్ష్యం వహించారని వారికి కూడా మెమో జారీచేయమని ఆదేశించడంతో ఒక్కసారే అధికారులు ఉల్లిక్కి పడ్డారు. ఏది ఏమైనా పాఠశాల ఆవరణలో పంచాయతీ భవన నిర్మాణం కొందరి అధికారుల పాలిట శాపంగా మారగా కలెక్టర్ ఎలా వ్యవహరిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

పిఎంసి స్కీంలో భాగంగా తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్‌లో బుధవారం యుక్త వయస్సు బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సుధీర్ రెడ్డి, విద్యార్థుల సాధికారత సాధించడం పట్ల, ఆడ పిల్లలపై వివక్షత, సెల్ ఫోన్ నిర్వహణ పట్ల నష్టాలు, బాలికల్లో రక్తహీనతపై అవగాహన తగు నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.మధుప్రకాష్, ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ప్రకటించడం పట్ల ఐలయ్యకు పెరిక కులస్తుల సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలోని పెరిక పురగిర క్షత్రియ కులస్తులు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి ప్రత్యేకంగా మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల వారి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు చెప్పారు. రాజాపేట మండల క్షత్రియ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, మంచాల భద్రయ్య, బెడిద కృష్ణ, బిల్ల శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, బెడిద వేణు, అంకతి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పనివేళలు మార్చండి : ఇఫ్టూ



*ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రభాతవార్త27:*

మండుతున్న ఎండ దృష్ట్యా రోడ్ల పై పనిచేసే మున్సిపల్ శానిటేస్ కార్మికుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకోని పనివేళల్లో మార్చులు చేయాలని మున్సిపల్‌కమీషనర్ యాదగిరి, మేనేజర్ ఆంకుషావాళి, సానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు ఇఫ్టూ అనుబంధ మున్సిలప్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్‌శావళిబుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం అయన మట్లాడుతూ, మార్చి నుంచి మే చివరి వరకు ఎండలు మండిపోతాయని అయితే మున్సిపల్‌కార్మికులు ఎక్కువ సమయం ఎండలో పనిచేయాల్సి వస్తుందని, దీంతో వారు వడదెబ్బకు గురై ఆనారోగ్యపాలు అవుతారని దీన్ని దృష్టిలో పెట్టుకోని పనివేళల్లో మార్చులు తీసుకోవాని రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లందు కోర్టు బార్ ఆసోసియోషన్ ఎన్నికలు


*ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త27:*



ఇల్లందు కోర్టు బార్ ఆసోసియోషన్ ఎన్నికలు నేడు నిర్వహించన్నుట్లు ఆసోషియోషన్ బాధ్యలు బుధవారం ఒ ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడులేని విధంగ ఈ సారి ముగ్గురు అధ్యక్ష స్థానానికి పోటుపడుతున్నట్లు పేర్కోన్నారు. వీరిలో పెద్దురి వెంకట నర్సయ్య, పసుపులేటి యాకయ్య, భూక్య రవిలుపోటీలో ఉన్నారు. ఇక మిగిలిన కార్యవర్థం ఏకగ్రీవం అయింది. వీరిలో ప్రధానకార్యదర్శిగా ఉమా మహేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా కీర్తి కార్తిక్, కోశాధికారిగానవీన్ కుమార్‌ల ఎన్నికైయ్యారు. అధ్యక్షుడు ఉపాధ్యాక్షుడిని నేడు జరిగే ఎన్నిక ద్వార ప్రకటించన్నుట్లు తెలిపారు.

## కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన తాళ్లగూడెం తిరుపతమ్మతల్లి దేవాలయం

*కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో గురువారం తిరుపతమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంను అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు.






# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పెంచిన టెట్ పరీక్షఫీజు తగ్గించాలి

*గుండాల, మార్చి 27 ప్రభాతవార్త :*



పెంచిన టెట్ పరీక్షఫీజు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిఎస్కె షాహిద్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం టెట్ పరీక్షఫీజును పెంచి నిరుద్యోగులపై భారం మోపడం సరైంది కదన్నారు. గతంలో ఒక పేపర్ రాస్తే 200, రెండు పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపరు రాస్తే 1000 రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరైంది కాదని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజు తగ్గించి పోటీపరాక్షలు నిర్వహిస్తామన్నారు. కానీ ఎన్నికల మామీలకు విరుద్ధంగా టెట్ పరీక్షలకు అధిక ఫీజులు పెట్టారని లక్షలాది మంది నిరుద్యోగులు టెట్ పరీక్షలకు సన్నద్ధమౌతున్నారని ఇప్పటికే బిఆర్‌యస్ ప్రభుత్వంలో అధిక ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్షల అవకతకలవల్ల నిరుద్యోగులు అధిక భారంతో ఉన్నారని టెట్ పరీక్షాఫీజు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పాత విధానంతో ఫీజులు తీసుకోవాలని అన్నారు. పరీక్షా సెంటర్లు కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండేవిధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని సూచించారు. నిరుద్యోగులపట్ల ప్రయాణ భారం తగ్గుతుందని కాంగ్రేస్ ప్రభుత్వం టెట్ పరీక్షా ఫీజు తగ్గించి నిరుద్యోగులకు అండగా ఉండాలని అన్నారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు



*గుండాల, మార్చి 27 ప్రభాతవార్త :*

టేకులపల్లి సిడిపివో ఆధ్వర్యంలో కెఎమ్ తార గర్భిణీ స్త్రీలకు బుధవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పోషణ పక్వడ ప్రోగ్రాంలో భాగంగా మామకన్ను గ్రామ పంచాయితీ పరిధిలోని కిష్టాపురం గ్రామంలో గరబణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించి తల్లులకు 1000 రోజుల పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. పల్లల్లో కనిపించే పోషణ లోపనివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లి పిల్లల ఇన్యుమినైజేషన్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తిక్, సూపర్వైజర్, స్కూల్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డిపివో

*కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయితీకి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. త్రాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సంత నిర్వహణ, బహిరంగ వేలం నిర్వహణ కు సంబంధించిన వివరాలను ఎంపీడీవో, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్, స్థానిక పంచాయితీ కార్యదర్శి జి.నెహ్రూను అడిగి తెలుసుకుని పలు సలహాలు, సూచనలు చేశారు.

## నాణ్యమైన పంటలు పండించాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామ క్లస్టర్ రైతు వేదికలో పంటలపై పురుగుల తెగుళ్ల జీవ నియంత్రణ పద్ధతులు విభాగం, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి డాక్టర్ ఏ.రామకృష్ణబాబు అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, అలాగే పోచంపల్లి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బుఖ్యా దేవ్ సింగ్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి ఇంద్రియాల, గౌసికొండ, రామలింగంపల్లి గిరిజన రైతులకకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఏ.రామకృష్ణబాబు మాట్లాడుతూ.. వరి పంటలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు అలాగే అగ్గి తెగులు లాంటి వాటికి రైతులు ఇప్పటి ముబ్బడిగా పురుగు మందులు వాడి పెట్టుబడి ఖర్చులు పెంచుకుంటున్నారూ, తద్వారా పురుగులు మందులు తట్టుకునే గుణంతో పాటు పర్యావరణాన్ని కూడా కలుషితం అవుతుంది అన్నారు. అధికమించడానికి సమగ్ర వ్యవస్య పద్ధతిలో ముఖ్యంగా జీవ నియంత్రణ పద్ధతులను వాడితే పంటలో ఉన్న పురగులు తెగుళ్లను సహజంగా అరికట్టడానికి వీలవుతుందని చెప్పారు. అలాగే ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు కాండం తోలుచు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలను ఎలా ఉపయోగించాలి, తద్వారా ఈ పురుగులను ముందుగానే పసికట్టి అవసరమైనప్పుడు నివారించుకోవాలో వివరించారు. అలాడే ఏడిఏ దేవ్ సింగ్ మాట్లాడుతూ.. ప్రతి రైతు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడిని తగ్గించి వ్యవసాయ పనులు చేసుకుంటే మంచి ఆదాయంతో పాటు కలుషితం లేని పంటలను మంచి దిగుబడిని సాధించి మార్కెట్లో మంచి రేటు పొందచ్చని చెప్పారు. తదుపరి ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది గిరిజన రైతులకు ఉప ప్రణాళిక కింద వరి పంటకు ఒక ఎకరాకు సరిపడే అంటే కాండము తులుచు లింగాకర్షక బుట్టలను, ట్రైకో గ్రామ పురాన్న జీవులను, వేప నూనె, సుడోమోనోస్ ఫ్లోరోసిన్స్, అనే జీవ నియంత్రణ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అలీ ఖాన్, అలాగే విస్తరణాధికారులు శిరీష, పవిత్రం, రాజశేఖర్, క్రాంతి, గిరజన రైతులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో ఉచిత సీటు దక్కించుకొని

### -మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలైన చాట్లపల్లి అమూల్య

### -అందరి అభినందనలు పొందిన పేదింటి సరస్వతీ పుత్రురాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంకు చెందిన చాట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలై అందరి ప్రశంసలు పొందింది. బుధవారం ఈ సందర్భంగా పలువురు ఆమెను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్ధు సునీతల కుమార్తె అయిన చాట్లపల్లి అమూల్య రాజాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతిలో చదివి అనంతరం బోడుప్పల్‌లోని ఎస్సార్ కళాశాలలో ఇంటర్ విద్యాభ్యాసం చేశారు. ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 600 అత్యుత్తమ ర్యాంకు సాధించి ఏకంగా ఉచిత సీటును ఎంబిబిఎస్‌లో దక్కించుకున్నారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్ కాలేజీలో ఉచిత ఎంబిబిఎస్ సీటును పొంది కళాశాల స్థాయిలో ఆమె ఎంబీబీఎస్‌లో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలై అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి ప్రత్యేక గుర్తించి తెచ్చింది. పేదింటికి చెందిన చాట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణురాలై సరస్వతీపుత్రురాలు అనిపించుకుంది. లక్ష్మీ కటాక్షం లేకున్నా సరస్వతీ కటాక్షం పొందవచ్చునని అమూల్య నిరూపించింది. అమూల్యను పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ.. పిజీ చదువు పూర్తి చేసి పేదలకు సేవనందించే లక్ష్యంగా ముందుకు వెళ్తానని, తల్లిదండ్రులకు ప్రత్యేక గుర్తింపు తెస్తానని ఆమె చెప్పింది.

## ఫిజియోథెరపీ సేవలను ఉపయోగించుకోవాలి

### -సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి

*రాజాపేట ప్రభాతవార్త:*

భవిత కేంద్రాలలో లభించే ఫిజియోథెరపీ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా సహిత విద్య సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. ఆయన బుధవారం తుర్కపల్లి, రాజాపేట, యాదగిరిగుట్ట భవిత కేంద్రాలలో జరుగుతున్న ఫిజియోథెరపీ క్యాంపులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చచేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ఆడుతూ, పాడుతూ, బాల గేయాలు పాడించి, పిల్లలను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు పద్మా దేవి, రాణి, సంధ్యారాణి, ఫిజియోథెరపీ డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, శ్రవంతి, గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దిరావమ్మ గుడి వార్షికోత్సవ వేడుక



*అశ్వారావుపేట అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త:*

పట్టణ సమీప వడ్డెర బజార్‌లో వేంచేసి ఉన్న శ్రీ మద్దిరావమ్మ గుడి వార్షికోత్సవ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వార్షికోత్సవం పురష్కరించుకొని మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అనేక మంది పాల్గొనడం జరిగింది. కాగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మెచ్చాను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెచ్చాతో పాటు ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, బజారయ్య, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావలెంటీర్‌ల పెండింగ్ జీతాలకు మోక్షం

### ఎమ్మెల్యేను సన్మానించిన విద్యావలెంటీర్‌లు



*అశ్వారావుపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:*

కరోనా సమయంలో విద్యావలెంటీర్‌లకు పెండింగ్‌లో పడ్డ 3 నెలల జీతాలు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కృషితో మోక్షం లభించింది. ఈ మేరకు బుధవారం మండలంలోని విద్యావలెంటీర్‌లు ఎమ్మెల్యే జారెను కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యావలెంటీర్‌లకు సంబంధించి కరోనా ప్రారంభంలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో చెల్లించాల్సిన జీతాలు ప్రభుత్వం చెల్లించక పోవడంతో జిల్లాలో దాదాపు 700ల మందికి వేతనాలు అందలేదు. అప్పటి నుండి అనేక మార్లు విన్నవించుకున్నా పెండింగ్ మూడు నెలల జీతాలు విడుదల కాలేదు. దీంతో ఇటీవల ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు విషయం తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి బిల్లు చేయించారు. ఇందుకు గాను జారెకు ధన్యవాదాలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యావలెంటీర్‌ల రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె భావన, మండల అధ్యక్షులు పద్దం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజేష్, ఎం రమేష్, సాయిబాబు, సూర్యప్రకాష్, బద్రం, సునీత, ఖతిజా బేగం తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా

*ఆలేరు ప్రభాతవార్త:*

రాబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు ఎగిరేది కాంగ్రెస్ జెండా అని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పౌల్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ కేటాయించిన వారిని బారి మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. అలాగే ఇటీవల సుప్రీం కోర్టు బీజేపీ యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి, నిషేధించిందని, ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆర్థిక అవకతవకలను నల్లధనం మూలాన్ని దాచి పెట్టేందుకు ఎస్‌బిఐని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంధ్య రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మహిళా జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, జెట్టా సిద్ధులు, పాము అనిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## దొడ్డ రమేష్ కుటుంబానికి జోగేశ్వరావు పరామర్శ



*దమ్మపేట, ఏజెన్సీ,మార్చి 26,ప్రభాతవార్త*

;దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి దొడ్డా రమేష్ తండ్రి వెంకటేశ్వరావు గత కొంత కాలంగా అనరోగ్యంతో బాదపడుతు కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైనారు.బుదవారం మొద్దులగూడెం లోని రమేష్ నివాసానికి ఎల్ఎస్‌సిఎస్ మాజి చైర్మన్ రావు జోగేశ్వరావు వెళ్ళి వెంకటేశ్వరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,కుటుంబసభ్యులను పరామర్శించారు.వారితో పాటు ప్రసాద్,శ్రీనివాసరావు ఉన్నారు.

## ఘనంగా విఘ్నేశ్వర స్వామి ప్రతిష్ట వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:*

పట్టణ సమీప జంగారెడ్డిగూడెం రోడ్‌లో ఎఎస్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం శ్రీ సంకట హర విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా వేడుక వైభవోపేతంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ, భక్తజన సందోహం మధ్య పురోహితుల ఆధ్వర్యంలో స్వామివారి ప్రతిష్ఠా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మద్యాహ్నం స్వామి వారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రతిష్ఠా వేడుకలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచి జీవో విడుదల చేయాలి



*అశ్వారావుపేట రూరల్, మార్చి 27 ప్రభాతవార్త:*

పలు నర్సరీలలో, పెట్రోల్ బంకులలో, విద్యా సంస్థల్లో, దుకాణాల్లో పనిచేసే కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచి జీవో విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. బుధవారం ఈ మేరకు పలువురు కార్మికులక కరపత్రాలను పంచుతూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేసే వివిధ రకాల కార్మికులకు కనీస వేతనాలు కోసం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో తక్కువ వేతనాలు ప్రభుత్వం ప్రతిపాదించడం అన్యాయమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలను శాస్త్రీయంగా నిర్ణయించాలని, కార్మికులు వ్యక్తిగతంగా దరఖాస్తులు జిల్లా కార్మిక శాఖ అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏసు, రాంబాబు, రవి, దుర్గ, ప్రసాద్, జ్యోతి, కోటి, చెన్నారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులపై ఇన్నర్‌ఫోరంలో ముగిసిన సోషల్ ఆడిట్

**-రూ. 60వేలు పెనాల్టీ... రూ. 80వేల 774లు రికవరీకి సిఫారసు- వర్క్ ఫైల్స్ నిర్వహణలో నిర్లక్ష్యం**

**- పలు పనుల కొలతలలో తేడాలు...-సక్రమంగా లేని రిజిష్టర్ల నిర్వహణ-కార్యదర్శికి రూ. వెయ్యి ఫైన్**

కారేపలి, మార్చి 27, ప్రభాతవార్త : ఎంపీడీవో కార్యాలయంలో 2రోజులుగా నిర్వహించిన ఇన్నర్ ఫోరం సోషల్ ఆడిట్ బుధవారం వస్తుంది. 41గ్రామ పంచాయితీలలో జరిపిన సోషల్ ఆడిట్ నివేదికల ప్రకారం రూ. వేలు ఫెనాల్టీతో పాటు రూ. 80,774లు రికవరీ చేయాలని సిఫార్స్ చేస్తున్నట్లు అడిషనల్ డీఆర్డీఓ బి శిరీష తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ముగిసిన సోషల్ ఆడిట్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.... గ్రామాల్లో వివిధ ఉపాధి హామీ పనులకు సంబంధించి జరిగని పనులలో ఆడిట్ యందు





తేడా కనబడిందన్నారు. టెక్నికల్ సమస్యలు ఉండటంతో పే స్లిప్పులు పంపిణీలో జాప్యం జరిగినట్లు గుర్తించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి కారేపల్లిలో 15వ సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం ఎంపీవో పర్వీన్ కైసర్ అధ్యక్షతన ప్రారంభమైంది. మంగళవారం నిర్వహించిన 18గ్రామ పంచాయితీల నివేదికల సమర్పించగా 23గ్రామపంచాయితీలకు సంబందించి ఆడిట్ నివేదికను పరిశీలించారు. మండల పరిధిలోని జైత్రం తండా గ్రామ పంచాయితీలో నర్సరీ మొక్కల విషయంలో పంచాయితీ కార్యదర్శి రూ. వెయ్యి ఫైన్‌ను విధించినట్లు డీఆర్డీవో ఏడి శిరీష తెలిపారు. ఇకపోతే గేట్ రేలకాయలపల్లి పంచాయితీలో 100రోజులు పూర్తి అయిన వారికి పేమెంట్ జరగలేదని గుర్తించారు. తెలంగాణ క్రీడా మైదనానికి సంబ:దించి రూ. 17,275లు అమౌంట్‌లో రూ. 7575లు తేడా ఉన్నట్లు గుర్తించారు. అదే విదంగా పలు గ్రామ పంచాయితీలో రోజ్గార్ దివస్ నిర్వహించడం లేదని తెలుస్తుంది. ఇకపోతే నాను నగర్‌తండా పంచాయితీలో 7రిజిస్టర్లు 36నెలలుగా పూర్తి చేయకుండా ఉండి ఒకేసారి ఆప్డెట్ చేసినట్లు నివేదికలో తెలిపారు. 2రోజులు ఆడిట్‌లో ప్రధానంగా 2022 ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు 4కోట్ల 82లక్షల 4920వేల సంబంధించి సామాజిక తనిఖీ బృందం జరిగిన పనుల వివరాలపై నివేధికలను సమర్పించారు. బుధవారం 23పంచాయితీలకు సంబందించి సోషల్ ఆడిట్ నివేదికలను పరిశీలించారు. సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పరిశీలించిన ఉపాధి పనులలో ఏన్నో అవకతవకలు బయటకొస్తున్నాయి. నిర్వహణ లోపాలను ప్రధానంగా గుర్తించారు. పనుల పర్యవేక్షణ నిర్వహణ రిజిస్టర్లు సక్రమంగా రాయకపోవడానికి సామాజిక బృందం గుర్తించారు. పనులు జరిగిన ప్రాంతాల్లో 3రకాల ఫోటోలు తీయాలని ఆదేశించిన సక్రమంగా సంబంధిత బాధ్యులు పాటించడం లేదనేది పంచాయతీల నివేదికలలో స్పష్టమౌతుంది. అదే విధంగా పలు గ్రామాల్లో జరిగిన పనులలో కొలతలు తేడాలలో గుర్తింపుతో పాటు ఈజీఎస్ పనులకు సంబంధించి ఉపాది హామీ కూలీల మస్టర్ల నిర్వహణ సరిగా లేనట్లు కనుగొన్నారు. కొన్ని పంచాయితీలలో నిర్వహించాల్సిన నిర్వహణ తీరు సరిగా లేనట్లు గుర్తించారు. పంచాయితీలకు సంబందించి పనుల నివేదికను అందజేశారు. ప్రధానంగా ఆయా పంచాయితీలలో సంబంధిత కార్యదర్శులు తమ రికార్డులను సక్రమంగా రాయకపోవడంతో పాటు



పరిశీలనకు వచ్చిన సామాజిక బృందం సభ్యులకు కార్యదర్శులు రికార్డులు అందజేయనట్లుగా గుర్తించారు. పంచాయితీలకు సంబ:దించి అధికారుల పర్యవేక్షణలో నివేదికలను పరిశీలించారు. ఆప్పాయిగూడెం గ్రామ పంచాయితీలో జరిగిన పనులను పరిశీలిస్తే ఇలా ఉన్నాయి. ప్రధానంగా వర్క్‌ఫైల్స్ నిర్వహాజంచడం లేదని 3దశల ఫోటోలు తీయడం లేదని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి శ్రీదేవి శాస్త్రీ, సురేందర్, ఏపీవో అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల



కారేపల్లి,మార్చి 27, ప్రభాతవార్త : సింగరేణి సహకార పరపతి సంఘం సీతారాంపురం గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య బుధవారం మండల టీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్, వైరా శాసనసభ్యులు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కారేపల్లి మండల బీసీ సెల్ అద్యక్షులు బోళ్ళ రమేష్ బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన రోశయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీ'నివాస్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రామ్మూర్తినాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రమేష్, రోశయ్యకు కాంగ్రెస్ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కారేపల్లి మండలంలో బీఆర్ఎస్ భారీ షాక్ తగిలింది.

## లోక్ సభ అభ్యర్థిగా బరిలో దిగుతున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత వి.సదానంద రెడ్డి

ఆలేరు ప్రభాతవార్త: ప్రస్తుత రాజకీయ పార్టీలకు అవినీతి చేయడం, స్కాములు చేయడం, లంచాలు తీసుకోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రజల శ్రమను, సంపదను దోపిడీ చేయడం ఒక అలవాటుగా మారిందని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ఆరోపించారు. ప్రజలను ప్రలోభాలకు, భ్రమలకు మభ్యపెట్టి ఎన్నికల సమయంలో గెలుపొంది



అధికార దుర్వినియోగం చేయటం, ఈ రాజకీయ పార్టీల వారికి అలవాటుగా మారింది. ప్రస్తుత సమాజంలో యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు, వనరులు లేక సతమతమవుతుంటే ప్రస్తుత అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చీమకుట్టినట్లు కూడా లేదు. వీరు ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజల డబ్బును కొల్లగొట్టడమే పనిగా పెట్టుకున్నట్లుగా ఎన్నో సందర్భాలలో రుజువయింది. వీరికి డబ్బు సంపాదనే ధ్యేయంగా ఉన్నట్లుగా కనబడుతున్నది. ప్రజల శ్రమను, సంపదను, జ్ఞానాన్ని ఎలా దోచుకోవాలని, ఏ విధంగా దోపిడీ చేయాలని అనే దాని మీద ఉన్న ధ్యాస ప్రజల క్షేమం, సంక్షేమం, శ్రేయస్సు మీద లేదు. కావున ప్రజలారా! మీరందరూ ఈ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలలో పీపుల్ ప్రొటెక్షన్ పార్టీని ఆదరించి అభిమానించి గెలిపించుకుంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు, వనరులు లేదా ఉద్యోగ భద్రత తప్పనిసరిగా కల్పించగలదని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ తరపున నేను వాగ్దానం చేస్తున్నాను. కావున భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా నన్ను రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలపించుకోవాలని కోరారు.

## వైరా రిజర్వాయర్ పూడిక మట్టి సాగు భూముల్లో తోలుటకు సత్వర అనుమతులు మంజూరు చేయాలి

**-ఎకరాకు వంద ట్రాక్టర్ ట్రిప్పులు అనుమతి ఇవ్వాలి**

**-గత ప్రభుత్వం మిషన్ కాకతీయలాగా జేసిబి ఖర్చు ప్రభుత్వం భరించాలి**

**-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి**

వైరా,మార్చి27,ప్రభాతవార్త: వైరా రిజర్వాయర్‌తో పాటు ఇతర చెరువులు నుంచి పూడిక మట్టి సాగు భూముల్లో తోలుటకు సత్వర అనుమతులు మంజూరు చేయాలని, ఎకరాకు వంద ట్రాక్టర్ ట్రిప్పులు అనుమతి ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వరనయంలో బుధవారం వైరా ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువులు, కుంటలు పూడిక తీసి జేసిబి ఖర్చు ప్రభుత్వం భరించి రైతులు సాగు భూములకు సాంద్రమైన మట్టి తరలింపు జరిగిందని అన్నారు. నూతన ప్రభుత్వం కూడా జేసిబి ఖర్చు భరించి తక్కువ ఖర్చుతో రైతులు పంట పొలాల్లో చెరువులు,




కుంటలు నుంచి మట్టి తరలింపుకు సహాయం అందించాలని కోరారు. ఎకరానికి నలబై, యాభై ట్రాక్టర్ ట్రిప్పులు కాకుండా వంద ట్రాక్టర్ ట్రిప్పులకు అవకాశం కల్పించాలని, జిల్లాలో అన్ని చెరువుల్లో నీరు అందుబాటులో లేకుండా పోయిందని సాంద్రమైన మట్టి తరలింపుకు అవకాశం ఉందని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కురగుంట్ల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, చిత్తారు మురళి, వడ్లమూడి మధు, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

## మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా రజిత

మోటకొండూరు ప్రభాతవార్త: మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల మహిళ మోర్చా అధ్యక్షురాలుగా చాడ రజిత కొండల్ రెడ్డిని నియమిస్తూ మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. రజిత మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృసి చేస్తానని, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, బాల్ధ నరసింహులు, మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య అభయ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

## 30న వేంసూరు రానున్న ముగ్గురు మంత్రులు

సత్తుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, లక్ష్మీనారాయణపురం (తాటాకుల గూడెం) లో వేంచేసి యున్న శ్రీ సత్య అభయ ఆంజనేయ స్వామివారి 18వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించతలపెట్టినట్లు ఆలయ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క, పర్సనల్ సెక్రటరీ భాస్కర్ శర్మ బుధవారం తెలిపారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు 30వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర రెవెన్యూ సూమాచార శాఖ మాత్యులు పొంగులేటి





శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు హాజరవుతున్నారని వీరితో పాటు రెండు జిల్లాల కలెక్టర్లు కూడా ఈ బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్నారని భాస్కర్ శర్మ తెలిపారు. స్వామివారి సన్నిధిలోఈ రెండు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు ఇటు ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రా రాష్ట్రానికి చెందిన పలు గ్రామాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవుతుండటంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు భాస్కర్ శర్మ తెలిపారు.

# భ్రూణ హత్యలు నివారించండి

## వీటికి పాల్పడుతున్న హాస్పిటల్స్‌ను రద్దు చేయండి

## పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి


సత్తుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త: సమాజంలో ఆడ పిల్లలు అంటే భారమని ఆడపిల్లల పట్ల కొందరు ప్రైవేటు హాస్పిటల్స్‌తో ములాకత్ అయి పిల్లలు పుట్టకుండానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, ఈ హత్యలు నివారించడంలో ప్రభుత్వం కానీ, పాలకులుకానీ విఫలమవుతున్నారని ప్రగతి శీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. శిరోమణి ఆరోపించారు. సత్తుపల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో బుధవారం జిల్లా స్థాయి మహిళా సంఘం నాయకుల సమావేశం జిల్లా కమిటీ అధ్యక్షులు గోగికినపల్లి లలిత



అధ్యక్షత ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శిరోమణి మట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు హాస్పిటల్స్ డబ్బుకు కక్కుర్తి పడి కడుపులో ఆడపిల్ల ఉందని తెలియగానే ఆ కుటుంబ సభ్యుల సహకారంతో పసిగుడ్డును కడుపులోనే చిదిమేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆడ పిల్ల అనే సమాచారం స్కానింగ్‌ల ద్వారా తెలుసుకొని కుటుంబాల యొక్క బలహీనతలను ఆసరా చేసుకొని డబ్బు కోసం కక్కుర్తి పడి నర్సులతో అబార్షన్‌లు చేయిస్తున్నారని ఇలాంటి సంఘటనలు సొసైటీలో చాలా జరుతుతున్నాయని ఆమె అన్నారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం, సూర్యపేట జిల్లాల్లో ఇలాంటి బ్రూణహత్యలు చాలానే జరుగుతున్నాయని వీటిపై ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆమె అన్నారు. బ్రూణ హత్యలు చేస్తున్న డాక్టర్లను, వారి హాస్పిటల్స్, వారి సర్టిఫికెట్లను రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బృణహత్యలకు సహకరిస్తున్న కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని శిరోమణి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మంగతాయి, జిల్లా ఉపాధ్యక్షులు రూన్సీ, సహాయ కార్యదర్శి, కోశాధికారులు శోభ, పులమ్మ, మమిళా నాయకులు తోటమ్మ, పరిమళ, వెంకట నర్సమ్మ, సత్యవతి, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు .

## నడిపెల్లి వారి రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే

సత్తుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త: సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్థుడు నడిపెల్లి శ్రీనివాసరావు, శర్వాని దంపతుల కుమారుడు శ్రీ హర్ష , వధువు నాగలక్ష్మీ తేజశ్విల రిసెప్షన్ వేడుకలు సత్తుపల్లి సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో మంగళవారం రాత్రి నిర్వహింగా, ఈ వేడుకలకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానందలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కాంగ్రెస్ ప్రముఖులు డా. మట్టా దయానంద్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కొత్తూరు ప్రభాకర్‌రావు, బత్తుల భరత్, చిట్టిబాబు, ఎండి.కమల్



పాషా, ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వంద రోజుల్లో వంద కోట్లతో అభివృద్ధి





## సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త: నియోజకవర్గానికి వంద రోజుల వ్యవధిలో రూ. 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వెల్లడించారు. బుధవారం స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారు కొందరు తిరిగి అధికార దాహంతో పార్టీలోకి రావాలని కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారికి కాంగ్రెస్‌లో అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కొందరు మంత్రుల వద్దకు వెళ్ళి పార్టీలో చేరుతామని పుకార్లు సృష్టిస్తున్నారని అది నిజమైంది కాదని ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా మంత్రులు ఎలాంటి నిర్ణయం తీసుకోరని స్పష్టం చేశారు. కార్యకర్తల ఆమోదంతోనే కొత్త వారిని పార్టీలో చేర్చుకోవడంజరుగుతుందని, త్వరలో జరిగే పార్లమెంట్ఎన్నికల్లో అధిష్ఠానం ఎవరికి టిక్కెట్టు కేటాయించినా అసెంబ్లీ ఎన్నికలకంటే రెట్టింపు ఉత్సాహంలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దిరిశాల నరసింహారావు, దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామలక్ష్మీణ్, గణేశుల రవి, రాయల రాము తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## బస్టాండ్‌లో కూలింగ్ మినరల్ వాటర్‌ను ప్రారంభించిన డిపో మేనేజర్



కల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త: ప్రయాణీకులకు, ఆర్టీసి సిబ్బందికి అన్ని వేళలా అందుబాటులో మంచినీళ్ళు వేసవికాలం దృష్ట్యా ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు కల్లూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని బుధవారం సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలల పాటు చల్లని మినరల్



వాటర్ అందించేందుకు వచ్చిన దాత ఆళ్ళకుంట నరసింహారావును సందర్భంగా అభినందిస్తూ దాతను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యనుమల రుక్మిణి, రాము, ఉస్మాన్, దారా రంగ, కిషోర్ దత్తు, దామాల సురేష్, బాగం ప్రభాకర్, నోటి కృష్ణారెడ్డి, బాల, బొడ్డు ప్రసాద్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు





కల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త: అయ్యప్పస్వామి జన్మదినను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో బుధవారం అన్నదాన కార్యక్రమం, అభిషేక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 4 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాధాకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో బుర్రి లక్ష్మణరావు, శివలీల కృష్ణ, పెద్ద బోయిన విజయ్, నారాయణరావు, పెద్దబోయిన కృష్ణయ్య, వంగల శ్రీను, పెద్దబోయిన వెంకి, బుర్రి లక్ష్మీనారాయణ, నీలం కృష్ణయ్య, సాయిన్ని రవి, బుర్రి వెంకట రామయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు అయ్యారు.

### 4వ సారి జన్మదినం సందర్భంగా....

4వ సారి అయ్యప్పస్వామి పుట్టిన రోజు సందర్భంగా అభిషేకం, మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్రి లక్ష్మణరావు, సాయిన్ని రవి, పెద్దబోయిన విజయ్‌కుమార్, బుర్రి ఫణికుమార్, పెద్దబోయిన వంశీ, నీలం నాగరాజు, పెద్దబోయిన సాయి, వంగల శ్రీను, జక్కు కృష్ణయ్య, రామకృష్ణ, కనకాచారి, కిషోర్, వెంకట రామారావు, విజయ్, వెంకట నరసింహారావు, సాయిన్ని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల కోసం అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు

**-పాఠశాలల నిర్వహణ బాధ్యత మహిళలదే**

**-ఎస్ఎంసిల వ్యవస్థకు మంగళం**

**-కొత్త ఆలోచనలకు ప్రభుత్వం శ్రీకారం**

నేలకొండపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన, నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టింది. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల పేరిట ఇక



నిర్వహించనున్నది. అమ్మ ఆదర్శ కమిటీలు కాలపరిమితి రెండేళ్ళు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలంలో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు పూర్తి చేసినట్లు అధికారులు






నుంచి పాఠశాలల పై మహిళల పర్యవేక్షణ కొనసాగనుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ మేనేజ్ కమిటి (ఎస్ఎంసి)లు నిర్వహణ బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. గత రెండేళ్ళ క్రితం ఎస్ఎంసిల కాలం ముగిసినప్పటికి ప్రభుత్వం ఆదేశాలతో పదవీ కాలం పొడిగిస్తూ వచ్చింది. అయితే, ఎస్ఎంసిల కమిటీలకు ప్రభుత్వం మంగళం పాడింది. ఎస్ఎంసిల స్థానంలో అమ్మ ఆదర్శ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పాఠశాలలో తాగునీటి సౌకర్యం, మరమ్మత్తులు, తరగతి గదుల విద్యుద్దీకరణ, పారిశుద్ధ నిర్వహణ, సోలార్ ప్యానళ్ళ ఏర్పాటు, యూనిఫామ్‌ల కుట్టు బాధ్యత అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చెబుతున్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 60 ఉన్నాయి. ఇందులో జెడ్పీ ఉన్నత పాఠశాలలు 13, యుపిఎస్ పాఠశాలలు 11, ఎంపిఎస్ పాఠశాలలు 36 ఉన్నాయి. ఆయా పాఠశాలలో విద్యార్ధుల సంఖ్య మొత్తం 3,275 మంది ఉన్నారు. మహిళా స్వయం సంఘాలు 1,360 ఉండగా, సభ్యులు 14,200 మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పాఠశాలలకు ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీలలో మహిళా స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు చైర్‌పర్సన్‌గా, పాఠశాల హెడ్మాస్టర్ కన్వీనర్‌గా విద్యార్ధుల తల్లుల నుంచి ముగ్గురు చొప్పున కమిటీలో సభ్యులుగా నియమించారు. నిధుల విడుదలకు సంభందించి చైర్‌పర్సన్, కన్వీనర్‌కు జాయింట్ చెక్‌పవర్ ఉంటుంది. పాఠశాలలో అభివృద్ధి పనులకు సంభందించి రూ.25వేలు వరకు టెండర్ లేకుండా, అంతకు మించి ఉంటే జిల్లా సమాఖ్యల ద్వారా కలెక్టర్‌కు నివేదిస్తాయి. రూ.లక్ష దాటితే జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పనులు సాగుతాయి. పనులు పూర్తి అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తప్పని సరిగా ధృవీకరిస్తేనే బిల్లుల చెల్లింపులు జరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం అనూహ్యంగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీలతో ఇక ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసిల వ్యవస్థ ఊసే లేకుండా పోయింది.

**-అన్ని పాఠశాలలో కమిటీల ఏర్పాటు పూర్తి చేసాం**

**-మండల విద్యాశాఖ అధికారి బి.రాములు వెల్లడి**

-ప్రభుత్వ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు పూర్తి చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.రాములు బుధవారం ఫోన్‌లో స్థానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. పాఠశాలలకు బ్యాంక్ ఖాతాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. కొన్ని ఖాతాలలో డబ్బులు పడ్డాయని, మరి కొన్ని ఖాతాలలో డబ్బులు పడాల్సి ఉందని ఆయన అన్నారు. గ్రామ మహిళా స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు చైర్‌పర్సన్‌గా, ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా విద్యార్ధుల తల్లులను కమిటీలో సభ్యులుగా ఏర్పాటు చేసామని ఆయన చెప్పారు. పాఠశాల నిర్వహణ, వసతుల కల్పన, అభివృద్ధి పనుల పై ఈ కమిటీలు పర్యవేక్షణ చేపడతాయని ఆయన చెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం

కామేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త): కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సమీప బంధువు పొన్నెకల్లు గ్రామానికి చెందిన గింజల నర్సిరెడ్డి రమాదేవి దంపతుల కూతురు వర్ష సుచన్‌రెడ్డిల వివాహం ఉషా హరి కన్వెన్షన్ హాల్ ఖమ్మంలో బుధవారం వైభవంగా నిర్వహించారు.ఈ వివాహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను



అక్షింతలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, కామేపల్లి పీఎసీఎస్ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,బిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, మాలోత్ బావ్‌సింగ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు,నల్లమోతు వెంకటనర్సయ్య,సత్యం,రాధకృష్ణ,వరికొల్లు సైదులు,నాగండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న భట్టుకు సన్మానం

కామేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి భట్టు నాగేశ్వరరావుకు బుధవారం శాలువా కప్పి పూలమాలలతోఘనంగా సత్కరించారు.శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కళ్యాణోత్సవంలో పాల్గొని అమ్మవారిని నాగేశ్వరరావు బుధవారం దర్శించుకున్నారు.శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు కళ్యాణోత్సవంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై ప్రజలందరినీ సుభిక్షంగా ఉంచాలని ప్రతి ఒక్కరి ఇంటిలోను చిరునవ్వుల దీపం వెలిగించాలని ప్రార్ధించారు.భారతదేశంలో నివసించే ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనాన్ని కొనసాగించేలా చూడాలని పాడి పంటలతో సిరులను కురిపించి ఆనంద జీవితాలను ఇవ్వాలని సర్వేజనా సుఖినోభవంతుగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం భట్టు నాగేశ్వరరావుకు గౌడ సంఘ నాయకులు శాలువా పూలమాలలతో సత్కరించి విగ్రహ ప్రతిష్టను పూజారులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేష్‌గౌడ్, సంఘం నాయకులు గోవర్ధన్ గౌడ్, రాజుగౌడ్, వెంకట్‌గౌడ్, సత్యంగౌడ్, చిన్నరాజుగౌడ్, భానుగౌడ్, ప్రసాద్‌గౌడ్, సంతోష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, సంఘం నాయకులు,గ్రామస్తులు, వివిధ ప్రముఖులు తదితరులు పాల్గొని గణనాథుని సంకీర్తనలతో అమ్మవారి



నామాలతో శ్రీరాముని భజనలతో భోళా శంకరుని నినాదాలతో శ్రీరామదూత శ్రీ ఆంజనేయస్వామి భజనలతో ఆ ప్రాంగణమంతా హోరెత్తించి అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బుచ్చయ్య మృతికి బ్రహ్మయ్య నివాళి



నేలకొండపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి గ్రామంకు చెందిన దేశబోయిన బుచ్చయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెళ్ళి మృతుడు దేశబోయిన బుచ్చయ్య భౌతికకాయంను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడు బుచ్చయ్య కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ కొండా కనకప్రసాదు, బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉదయ్, లింగం యలమంద, మాదాసు ఆదాం, ఖమ్మం కాంతారావు, పగిడికత్తుల శ్రీకాంత్, పగిడికత్తుల స్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత అనంతరెడ్డి మృతి

నేలకొండపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):



కోనాయిగూడెం గ్రామంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాకనాటి అనంతరెడ్డి (80) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడు అనంతరెడ్డికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకుడు రేగూరి హనుమంతరావు, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, జంగం లక్ష్మీనారాయణ, తురక పాపాయ్య, పాకనాటి కన్నారెడ్డి, పులిమి వీరారెడ్డి, కొమ్మినేని శ్రీదేవి తదితరులు మృతుడు అనంతరెడ్డి భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా కోటి



నేలకొండపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొర్లగూడెం గ్రామంకు చెందిన మారుతి కోటి నియామకమైనారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నియామకం ఉత్తర్వులను బుధవారం మారుతి కోటికి అందచేసారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షులకు, నాయకులకు మారుతి కోటి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో యువజన కాంగ్రెస్ బోలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా మారుతి కోటి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు.

# ప్రతీ ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

- ప్రతీ రోజు అధికారులు తనిఖీలు చేసి నివేదికలు అందించాలి
- నీటి ఎద్దడి గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 27 – ప్రభాతవార్త:

వేసవి కాలంలో ప్రతీ ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, మిషన్ భగీరథ ఈఈ, డీఈలు, పబ్లిక్ హెల్త్ డీఈలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, స్పెషల్ ఆఫీసర్లతో తాగునీరు, పనుల పురోగతిపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నీటి ఎద్దడి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతీ ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలన్నారు. గ్రామంలో గల నీటి వసతులు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్, మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలనానరు. బోర్లు, హ్యాండ్ పంపులు, మోటార్లు, పైపుల లీకేజీలకు



అవసరమైన మర మ్మతులను త్వరి తగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని నీటి సరఫరా ప్రాంతాలను ప్రతి రోజు విధిగా తనిఖీ చేసి నివేదికలు అందించాలన్నారు. ఎస్‌డీఎఫ్‌లో ప్రతిపాదించిన పనులను పురోగతిలో ఉన్నవి పూర్తి అయినవి, పూర్తి కావాల్సినవి, పట్టిక ద్వారా వివరాలను నమోదు చేసి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అన్ని మండలాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తానని, ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే తాగునీటి సరఫరాపై జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ పాల్గొన్నారు.



## మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తే తీవ్ర పరిణామాలు

-టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హెచ్చరిక

-ఐటిడిఏ పీవో, ఏఎస్పీ, ఆర్డీవోలకు వినతిపత్రాలు సమర్పణ

భద్రాచలం, ప్రభాతవార్త :

మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కలిగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీ.వీ.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రధాన కార్యదర్శులు శ్రీహరిలు హెచ్చరించారు. ఇటీవల ఇసుక రీచ్‌లో అక్రమాలపై కవరేజీకు వెళ్ళిన మీడియాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, చర్లలో అధికారులు తప్పుడు ఫిర్యాదులు చేసి, ఇసుక రీచ్‌లోకి మీడియా రావదంటూ అల్టిమేటం జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భద్రాచలంలో బుధవారం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్, ఏఎస్పీ కార్యాలయంలో, ఆర్డీవో దామోదర్‌కు మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలంటూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. రైజింగ్ కాంట్రాక్టర్లు కొందరు అమాయక ఆదివాసీల సొసైటీ సభ్యులను రెచ్చగొట్టి మీడియాపై దాడులకు పురిగొల్పడం దారుణమని అన్నారు. తమ అక్రమాలను వెలుగులోకి తెస్తున్నందుకే అక్కసుతో ఇలాంటి బరితెగింపు కార్యక్రమాలు ఒడిగడుతున్నట్లుగా వారు అభిప్రాయపడ్డారు. ఇసుక, గ్రావెల్, కంకరలను అడ్డగోలుగా పీసా, వాల్టా చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్లు మీడియాపై అవాక్కులు, చవాక్కులు పేలడం తగదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు కొమ్ముకాస్తూ మీడియాను బెదిరిస్తున్న ఆఫీసర్లపైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మీడియాపై బెదిరింపులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకునేంత వరకు దశల వారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు పిల్లి రాజు, సత్యానంద్, ఎర్రంశెట్టి కృష్ణ, రాజాకిరణ్, లక్ష్మీనరసింహానాయుడు, సతీష్, దుర్గారెడ్డి, తమ్మళ్ళ రాజేష్, బాలా కిరణ్, వాసు, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన నివేదికలను పంపించండి



-పినపాక ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్


భద్రాచలం, ప్రభాతవార్త :

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ స్టేషన్లకు ఎలక్షన్ సామాగ్రి పంపిణీ చేయడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుకూలమైన రూట్ మ్యాప్‌ను సంబంధిత డీఎస్పీలు, సెక్టోరియల్ అధికారులు సమన్వయంతో తయారు చేసి ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని పినపాక నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ సంబం ధిత సెక్టోరియల్ అధికారులకు, తహసి ల్దార్‌లకు సూచించారు. బుధవారం ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి పినపాక నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులు, తహసిల్దార్లు, సీఐ, ఎస్సైలకు పినపాక నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లకు కల్పించాల్సిన మౌళిక వసతుల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధిత సెక్టోరియల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామాగ్రి, సిబ్బందిని చేరవేయడానికి నిర్దిష్టమైన రూట్‌మ్యాప్‌ను తయారు చేసుకోవాలని, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు రోజులలో వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని, సెక్టోరియల్ అధికారులు మాత్రం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా డీఎస్పీ పోలీసుల సహకారం తీసుకుని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన రూట్ మ్యాప్ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 6,7,8 ఓటర్లకు సంబంధించిన ఫారములు తొందరలో పూర్తి చేయాలని అలాగే ఫారం 12డీ సంబంధించిన ఓటర్ల వివరాలకు సంబంధించిన ఫారాలను త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏ తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వారికి సంబంధించి ఫారంలు ఉంచవద్దని అన్నారు. ప్రతి పోలింగ్‌లో అవసరమైన సౌకరనఆయలు ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు సంబంధిత సెక్టోరియల్ అధికారులు వారి రూట్‌లోని పోలీసు స్టేషన్లు ఏమైనా అనుకూలంగా లేకపోతే ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు, జీపీఎస్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. విసికి గైర్హాజరైన సెక్టోరియల్ అధికారులకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎలక్షన్ డీటీ నాగరాజును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, ఇల్లందు డీఎస్పీలు, పినపాక నియోజకవర్గం తహసిల్దా ర్లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్‌సీవో

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గిరిజన గురుకులంను గిరిజన గురుకులాల ఆర్సీవో తుమికి వెంకటేశ్వరరాజు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను ఆయన పరిశీలించారు. కళాశాలలో జరుగుతున్న ఎంసెట్, ఈఈ తరగతులను పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆర్సీవో మాట్లాడుతూ .. కష్టపడి చదివి విద్యార్థిని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముం దుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసం కల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యా ణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొ న్న దంప తులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూ స్తూ తరిం చిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పుల కరిం చిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సి బ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సిద్ధం

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్

చండ్రుగొండ, మార్చి 27 – ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. కేంద్రాల్లో వెలుతురు, తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. అదే విధంగా ఓ ప్రైవేట్ ధాన్యం మిల్లును పరిశీలించి లెవీ బియ్యం, ఇంకా స్టాక్ ఉన్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ సంధ్యారాణి, ఆర్ఐ అక్బర్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.74,79,341లు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గల హుండీలను బుధవారం దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి హుండీ ఆదాయ వివరాలను వెల్లడించారు. మొత్తం ఆదాయం రూ.74,79,341 సమకూ రిందని తెలియజేశారు. స్వామి వారి మొక్కుబడుల నిమిత్తం రూ.74, 79,341, అన్నదానం నిమిత్తం రూ.1,61,100లు, గోశాల నిర్వహణ నిమిత్తం రూ.1,95,363లు సమకూరాయని వెల్లడించారు. హుండీలను చివరి సారిగా గత నెల ఫిబ్రవరి 29వ తేదీన నిర్వహించడం జరిగిందని, వచ్చిన ఆదాయం 26 రోజులదని పేర్కొన్నారు. అదేవిధంగా ఫారెన్ కరె న్సీ అయిన యూ.ఎస్.డాలర్స్ 270 డాలర్స్, కెనడా డాలర్స్ 50, మలేషియా రింగిట్స్ 20, వైట్నం 2వేల డంగ్స్ సమకూరాయని పేర్కొన్నారు.